తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక 338 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి ఆదివారం 25-5-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

## రాహుల్ గాంధీకి నాన్
# బెయిలబుల్ వారెంట్



రాంచీ, మే 24: లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఝార్ఖండ్‌లోని ప్రజాప్రతినిధుల (ఎంపీ, ఎమ్మెల్యే) కేసుల ప్రత్యేక కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్(ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేసింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. 2018లో ఝార్ఖండ్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సందర్భంగా రాహుల్‌గాంధీ అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు(ప్రస్తుతం కేంద్ర హోంమంత్రి) అమిత్‌షాపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "హత్య కేసులో ఉన్నవారు కూడా బీజేపీ అధ్యక్షుడు కావొచ్చు" అని వ్యాఖ్యానించారు. దీనిపై ఝార?ండ్ బీజేపీ నేత ప్రతాప్ కతియార్ 2018 జూలై 9న చాయ్‌బాసాలోని చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్(సీజేఎం) కోర్టులో పరువునష్టం దావా వేశారు. 2020లో ఝార?ండ్ హైకోర్టు ఈ కేసును రాంచీలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీచేసింది. కేసు విచారణను ప్రారంభించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. రాహుల్‌గాంధీకి సమన్లు జారీ చేసినా.. ఆయన విచారణకు హాజరవ్వకపోవడంతో తొలుత బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. దీనిపై రాహుల్ ఝార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ ఏడాది మార్చి 20న పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో.. ప్రజాప్రతినిధుల కోర్టు తాజాగా నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. వచ్చేనెల 26న జరిగే తదుపరి విచారణకు ప్రత్యక్షంగా హాజరుకావాలని రాహుల్‌గాంధీని ఆదేశించింది.




# కలిసి పనిచేద్దాం

- టీమిండియా స్ఫూర్తి చాటుదాం.. సాధ్యంకాని లక్ష్యమంటూ ఉండదు
- వికసిత భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యం - రాష్ట్రాల అభివృద్ధితోనే ఇది సాధ్యం
- నీతి ఆయోగ్ భేటీలో రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

**న్యూఢిల్లీ, మే 24:** "రండి.. కలిసి పనిచేద్దాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 'టీమిండియా' స్ఫూర్తితో పనిచేస్తే సాధ్యం కాని లక్ష్యమంటూ ఏమీ ఉండదు." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. శనివారం ఢిల్లీలో ప్రధాని అధ్యక్షతన 10వ నీతి ఆయోగ్ పాలక సమావేశం జరిగింది. 'వికసిత్ భారత్ 2047 కోసం వికసిత రాష్ట్రాలు' అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో మరింత వేగం పుంజుకోవాల్సి ఉందన్నారు. "అభివృద్ధి పనుల వేగం మరింత పెరగాల్సి ఉంది. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా స్ఫూర్తితో కలిసి పనిచేస్తే అసాధ్యమంటూ ఏమీ ఉండదు." అని వ్యాఖ్యానించారు. "వికసిత భారత్.. అనేది ప్రతి భారతీయుడి లక్ష్యం. ఈ క్రమంలో ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే.. భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ఇది 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్ష." అని ప్రధాని ఉద్ఘాటించారు. ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం, ప్రతి నగరపాలక సంస్థ, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనేది ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్యసాధనకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే 'వికసిత భారత్' కోసం 2047 వరకు వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలు, మౌలిక వసతులతో ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రధాని సూచించారు. "ఒక రాష్ట్రం-ఒక ప్రపంచ గమ్యస్థానం.. స్ఫూర్తిని అందిపుచ్చుకుని అభివృద్ధి చేస్తే పొరుగున ఉన్న నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి." అని చెప్పారు. దేశంలో శరవేగంగా పట్టణీకరణ జరుగుతోందని, 'ఫ్యూచర్ రెడీ సిటీస్' దిశగా కలిసి పనిచేయాల్సి ఉందని తెలిపారు. వృద్ధి, సృజనాత్మకత, సుస్థిరత అభివృద్ధికి చోదక శక్తులని ప్రధాని చెప్పారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో మహిళల పాత్రను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పెట్టుబడులకు మార్గం సుగమం చేయాలని రాష్ట్రాలను ప్రధాని కోరారు. విధానపరమైన అడ్డంకులను తొలగించడం ద్వారా.. పెట్టుబడులకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరిచేందుకు రెడ్ కార్పెట్ పరవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా విద్య, వ్యవసాయం, ప్రజారోగ్యంపై రాష్ట్రాలు ప్రధానంగా దృష్టిసారించాలని ప్రధాని సూచించారు.

## ఎన్డీయే ముఖ్యమంత్రులతో
# ప్రధాని మోదీ కీలక సమావేశం




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల కీలక సమావేశం ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరుగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశం అశోకా హోటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగనుంది. జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, భారత బలగాలు ఇటీవల చేపట్టిన మిలటరీ యాక్షన్, అనంతర క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఇండియా ఇటీవల విజయవంతంగా కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించడంపై కీలకంగా ఈ సమావేశం జరుగనుందని అధికార వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్, మిలటరీ దాడుల అనంతరం భారతదేశం తీసుకున్న విస్తృత భద్రతా వ్యూహంపై నాయకులు సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు. జాతీయ భద్రత, టెర్రరిజంపై ప్రభుత్వ వైఖరిపై ఈ సమావేశం విస్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఆయా అంశాలపై ఎన్డీయే భాగస్వాముల మధ్య పరస్పర సహకారంపై కూడా చర్చిస్తారు. కాగా, ఇప్పటికే అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగడుతోంది. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతకు కట్టుబడి ఉన్నామనే బలమైన సంకేతాలిస్తోంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా జాతీయ భద్రతపై భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యగళం వినిపించేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కేరళను తాకిన నైరుతి
# రుతుపవనాలు..



రైతన్నకు శుభవార్త. వ్యవసాయానికి ఊతమిచ్చే నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. సాధారణంగా ఏటా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. జూలై 8 వరకు అవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయువ్య భారతం నుంచి సెప్టెంబర్ 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలవుతుంది. అది అక్టోబర్ 15 నాటికి ముగుస్తుంది. గతేడాది మే 30న నైరుతి రుతుపవనాలు రాగా, 2023లో జూన్? 8న ప్రవేశించాయి. 1918లో తొలిసారిగా చాలా తొందరగా కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించాయి. అప్పుడు మే 11నే రాష్ట్రాన్ని తాకాయి. ఇప్పటి వరకూ ఇదే తొలి రికార్డుగా ఉంది. ఇక రాష్ట్రాన్ని చాలా ఆలస్యంగా రుతుపవనాలు తాకింది 1972లోనే. అప్పుడు సాధారణం కంటే చాలా ఆలస్యంగా జూన్ 18న ప్రారంభమయ్యాయి. అరేబియా మహాసముద్రంలో కొనసాగుతున్న అల్పపీడనం, ఈ నెల 27న పశ్చిమ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుండటంతో తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, ములు గు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. ఆ యా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూ చించింది. అటు ఏపీలోనూ రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అరేబియా మహాసముద్రంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశముందని ఐఎండీ అధికారులు వెల్లడించారు. వాయుగుండం తీవ్రవాయుగుండంగా లేదా తుఫాన్‌గా బలపడవచ్చని చెప్పారు. కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశమున్నదని తెలిపారు.

## మళ్లీ కరోనా కలకలం..
# కొత్తగా 257 కేసులు



న్యూఢిల్లీ, మే 24: యావత్ ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ పూర్తిగా తగ్గిపోయిందని అంతా భావిస్తుండగా, దేశంలోని పట్టణ ప్రాంతాల్లో మహమ్మారి కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతోపాటు మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ నెలలో కొత్త కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కొత్తగా ఎన్‌బీ.1.8.1, ఎల్‌ఎఫ్.7 వేరియంట్లు వెలుగు చూశాయని ఇండియన్ సార్స్-కోవ్-2 జినోమిక్స్ కన్సార్టియం (ఐఎన్‌ఎసఏసీఓజీ) శుక్రవారం తెలిపింది. ఢిల్లీలో 23 మందికి కొవిడ్ సోకినట్లు తేలింది. ఇది ఇన్‌ఫ్లూయెంజా వంటి జ్వరం మాత్రమేనని ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి పంకజ్ సింగ్ చెప్పారు. కొత్తగా నమోదైన కేసుల్లో 53 శాతం నమూనాల్లో జేఎన్.1 వేరియంట్, 26 శాతం బీఏ.2, 20 శాతం ఇతర ఒమ్రికాన్ వేరియంట్‌లున్నట్లు నిర్ధారించారు. ఈ నెలలో కేరళలో 273 మహమ్మారి కేసులు నమోదు కావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెంచాలని అన్ని జిల్లాల వైద్యాధికారులను ఆదేశించింది.

## తెలంగాణకు పట్టిన
# దయ్యం రేవంత్ రెడ్డినే
## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ :** తెలంగాణకు పట్టిన దయ్యం రేవంత్ రెడ్డినే.. ఆ దయ్యాన్ని ఎలా వదిలించాలనేది మా ప్రయత్నం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలనుకుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటుంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు.

# సింధు స్ఫూర్తికి పాక్ తూట్లు
## ఐక్యరాజసమితిలో గర్జించిన భారత్




యునైటెడ్‌నేషన్స్, మే 24: దాయాది దేశం పాకిస్థాన్ కుటిలత్వంపై ఐక్యరాజ్యసమితి(ఐరాస)లో భారత్ గర్జించింది. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంపై పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టింది. "65 ఏళ్ల కిందట ఒక మంచి సదుద్దేశంతో, చిత్తశుద్ధితో సింధు జలాల ఒప్పందం చేసుకున్నాం." అని వెల్లడించిన భారత్.. మూడు యుద్ధాలు చేయడం ద్వారా, వేలాది సార్లు ఉగ్రమూకలను భారత్‌పై ఉసిగొల్పడం ద్వారా సింధు జలాల స్ఫూర్తిని పాక్ ఉల్లంఘించిందని స్పష్టం చేసింది. "సింధు జలాలపై పాక్ ప్రతినిధులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎగువ నదీజలాల దేశంగా ఉన్న భారత్.. సింధు విషయంలో ఎప్పుడూ బాధ్యతగానే వ్యవహరించింది. అసలు ఈ ఒప్పందంలోని ప్రవేశిక... 'సద్భావన, స్నేహస్ఫూర్తి'ని చాటుతుంది. కానీ, ఈ స్ఫూర్తిని పాక్ మంటగలిపింది." అని ఐరాసలో శాశ్వత ప్రతినిధి, రాయబారి పర్వతనేని హరీశ్ నిప్పులు చెరిగారు. సింధు జలాల ఒప్పందాన్ని దాయాది దేశమే అన్ని రూపాల్లోనూ ఉల్లంఘిస్తోందని ఆయన తేల్చి చెప్పారు.

# విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం
## డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు: భట్టి విక్రమార్క




**హైదరాబాద్, మే 24:**
తెలంగాణలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2034-35 దాకా ఏర్పడే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. శుక్రవారం రాత్రి బెంగళూరులో ప్రాంతీయ విద్యుత్ మంత్రుల సదస్సు జరిగింది. ఇందులో పాల్గొన భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తున్నామని చెప్పారు. సాంకేతిక, వాణిజ్య నష్టాలను తగ్గించుకోవడంతో పాటు విద్యుత్ సంస్థల ఆర్థిక పురోగతిపై దృష్టి పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రాల ఏర్పాటును వేగవంతం చేస్తున్నామని తెలిపారు. హరిత ఇంధనానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, సోలార్ ప్లాంట్లతో పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని ఆయన వివరించారు.

# రైతులను మోసం చేస్తే ఉక్కుపాదం మోపుతాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర హెచ్చరిక**
**నకిలీ విత్తనాలు అమ్మితే ప్రభుత్వం సహించదు**
**నకిలీ మందులు, రసాయనక ఎరువులు అమ్మితే పిడి యాక్టులు పెట్టండి**
**డీలర్లను అధికారులు వేధిస్తే నా దృష్టికి తీసుకురండి**
**షాద్ నగర్ లో వ్యవసాయ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో వానాకాలం - 2025 అవగాహన సదస్సు**
**హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి నరసింహా రావు**
**చట్టాలపై డీలర్లకు అవగాహన కల్పించిన షాద్ నగర్, శంషాబాద్ ఎసిపిలు లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ గౌడ్**







నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై కఠిన చర్యలు ఉంటాయని రైతులను మోసం చేస్తే ఉక్కుపాదం మోపుతాం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో వ్యవసాయ పోలీసు శాఖల ఆధ్వర్యంలో వానాకాలం 2025 పంటల సాగుపై సమయత్తం చేసే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు, షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ, శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్, స్థానిక ఏడి నిశాంత్ కుమార్ నియోజకవర్గంలోని ఆయా మండలాల వ్యవసాయ శాఖ మండల అధికారులు, డీలర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. స్వార్థ ప్రయోజనాల కోసం డీలర్లు కక్కుర్తి పడి రైతులను మోసం చేయొద్దని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు ఎరువులు రసాయనాలు మందులు నకిలీ అమ్మినట్టు తేలితే వెంటనే అధికారులు వారిపై పిడి యాక్టులు నమోదు చేయాలని ఎమ్మెల్యే తీవ్రంగా హెచ్చరించారు. నకిలీ విత్తనాలు మందులు అమ్మేవారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారని వ్యవసాయం పట్ల ఎంతో అవగాహన ఉందని రాష్ట్రంలో ఎక్కడ నకిలీ విత్తనాలు మందులు అమ్మిన వారిని ప్రభుత్వం ఉపేక్షించ బోదని హెచ్చరించారు. డీలర్లు విధిగా తమ రికార్డులు సరిగ్గా చూసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని పోలీసుల సహకారంతో ఇక్కడ నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ఆదేశించారు. రైతులు ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పంటలు పండిస్తే అవి నకిలీ విత్తనాలని తేలితే ఎంతో నష్టపోతానని ఆ ఎఫెక్ట్ ప్రభుత్వం పై కూడా ఉంటుందని వీటికి అవకాశం ఇవ్వకుండా ముందు జాగ్రత్తగా సీజన్లో పోలీసు వ్యవసాయ శాఖల సమన్వయంతో నకిలీ విత్తనాలు ఎరువులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఇలాంటి అవగాహన సదస్సులు తూతూ మంత్రంగా మిగలకూడదని నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా డీలర్ల మార్పు ఉండాలని అన్నారు. నకిలీ విత్తనాల విషయంలో తాను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో క్షమించనని తేల్చి చెప్పారు. అలాగే డీలర్లను వ్యవసాయ అధికారులు ఇతరులు ఎవరైనా వేధిస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి లంచాలు ఇవ్వకూడదని బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

**వ్యాపారమే కాదు సామాజిక బాధ్యతగా వ్యవహరించండి**

రైతులకు విత్తనాలు ఎరువులు మందులు విక్రయించే డీలర్లు ఇది కేవలం వ్యాపారంగానే కాకుండా ఒక సామాజిక బాధ్యతతో వివరించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు అవగాహన సదస్సులో సూచించారు. డీలర్లు ఎవరైనా ప్రభుత్వ పరిధి దాటి ఉండకూడదని ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి వ్యవసాయ శాఖ చట్టాల ప్రకారం నిబంధనల ప్రకారం రైతులకు సేవలు అందించాలని సూచించారు. వ్యాపార ప్రయోజనాల కోసం అడ్డదారులు తొక్కితే కఠిన చట్టాలు ప్రయోగించాల్సి ఉంటుందని పిడి యాక్టులు కూడా నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ప్రతి సీజన్లో డీలర్లకు అవగాహన కల్పిస్తున్నామని ఎక్కడ పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా డీలర్ల షాపులను ఎప్పటికప్పుడు సందర్శించి తనిఖీలు నిర్వహిస్తారని బాధ్యతగా రికార్డులు ఉండాలని సూచించారు. షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి చట్ట ప్రకారం డీలర్లు మసులుకోవాలని ఏసీపీ లక్ష్మీనారాయణ సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువులు మందులు విక్రయించినట్లు మా దృష్టికి వస్తే పిడి యాక్టులు నమోదు చేస్తామని ఏసిపి హెచ్చరించారు. నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏసిపి వివరించారు. నకిలీ విత్తనాలు ఎరువులు మందుల పట్ల ఎలాంటి సమాచారం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఏసీపి సూచించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, వ్యవసాయ శాఖ ఏడి నిశాంత్ కుమార్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి తదితర వక్తలు మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాల సీజన్ కి రైతులు విత్తనాలు కొనుగోలు చేయుటకు రైతులు మండలంలోని గుర్తింపు పొందిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని, నకిలీ డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తే పంటకు సరైన దిగుబడి రాక తీవ్రంగా నష్టం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్త తీసుకోవాలని, నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ పోలీస్ సమన్వయంతో పని చేస్తుందని అన్నారు. రైతులకు విత్తనాల పై ఏమైనా అనుమానాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారుల్ని సంప్రదించి వారి సలహా తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొందురు వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, కొత్తూరు మండల అధికారి గోపాల్, నందిగామ అధికారి రమశివరావు, చౌదరి గూడెం అధికారి రాజేందర్ రెడ్డి కేశంపేట అధికారిని శిరీష, శోభ రాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర మండలాల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు..




## శ్రీదేవి, భూదేవి లతో రంగనాయక స్వామి కళ్యాణం అత్యంత వైభవం



మొగిలిగిద్ద గ్రామంలో ని శ్రీ శ్రీ గోదా రంగనాయక స్వామి దేవాలయంలో ఈ రోజు బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి,భూదేవి లతో శ్రీ గోదా రంగనాయక స్వామి యొక్క కళ్యాణం అత్యంత వైభవంగా వేద పండితులు రాము చార్యులు బృందం వేదమంత్రాలు మధ్య అత్యంత వైభవంగా జరిగింది ధర్మకర్తలు ఎస్ టి ఎస్ పురుషోత్తమాచార్యులు, ఎస్ టి ఎస్ కేశవాచార్యులు, ఎస్ టి ఎస్ రాజగోపాల్ ఆధ్వర్యంలో,ఈ కార్యక్రమంలో ఈవో శివకుమార్, కక్కునూరి వెంకటేష్ గుప్తా,అనుమారి వెంకటయ్య, కక్కునూరి బాలచంద్రశేఖర్ పల్లె గడ్డి శ్రీనివాస్ ,సిరిగిద్ద యాదయ్య,ర్యాకల మల్లేష్ , మెరుగు యాదగిరి ,తుపాకుల రవి,ర్యాకల తిమ్మాయి నరసింహ, రిటైర్డ్ టీచర్ వీరభద్రప్ప,బోర యాదయ్య,,గండ్ల మల్లేష్ అనంతం రాజేందర్ రెడ్డి, రాధాకృష్ణ, బొబ్బిలి చైతన్య రవి రాజు నారని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పట్టువదలని విక్రమార్కుడు "ఎమ్మెల్యే శంకర్"

**బుచ్చి గూడ లో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం**
**హాజరైన మార్కెట్ కమిటీ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ తదితరులు**
**అభివృద్ధిలో ఇది శుభ సూచకం - తాండ్ర కాశీనాథ్ రెడ్డి**



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టువదలని విక్రమార్కుడు అని ఏదైనా తలుచుకుంటే ఆ పని అయ్యేదాకా విక్రమార్కుడిలా పనిని సాధిస్తారని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ లు అన్నారు. ఫరూక్ నగర్ మండలం బుచ్చిగూడ గ్రామంలో శనివారం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తనరా కాశీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 184 కోట్ల రూపాయలు మంజూరు చేయడం శు భసూచకమని అన్నారు. అదేవిధంగా బుచ్చిగూడా గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న అంశాలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామం తో పాటు శ్రీ వెంకటేశ్వర హాచరీస్, వెలిజర్ల, కొత్తపేట, ఎక్లాస్ ఖాన్ పేట, సంగెం తదితర ముఖ్యమైన గ్రామాలతో పాటు ఎందరో భక్తులకు ప్రీతిపాత్రమైన జేపీ దర్గా, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇప్పుడు మార్గం సుగమం కాబోతుందని కాశీనాథ్ రెడ్డి అన్నారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గత పదివేల లో ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని ఆశించగా కేవలం కొందరి స్వార్థ ప్రయోజనాల కోసమే ఈ బ్రిడ్జినీ వాడుకునే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే శంకర్ వచ్చాక ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందని అన్ని గ్రామాలకు వంతెన సహకారం అందే విధంగా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో దూర దృష్టితో బ్రిడ్జ్ నిర్మాణం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదేవిధంగా ఎమ్మెల్యే శంకర్ తమ గ్రామ సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి తదితరులకు గ్రామస్తులు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరెడ్డి తిరుపతి రెడ్డి నరేందర్ రెడ్డి వెంకటయ్య గౌడ్ మహేష్ యాదవ్ వెంకటరమణ రెడ్డి పాలేష్ యాదవ్ ప్రవీణ్ రెడ్డి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో

# మున్సిపాలిటీ అభివృద్ధి సాధిస్తుంది

**మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్**



షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తున్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడుగుజాడల్లో నడవాలని 22వ వార్డుమాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం రోజు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీలో ఇందిరమ్మ గృహాలకుమాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి,శంకుస్థాపన చేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ అగునూరి విశ్వం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బస్వము అప్ప, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి మాజీ కౌన్సిలర్ ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి మాజీ కౌన్సిలర్ లబ్ధిదారులు విప్పరి లక్ష్మీ గోపాల్ కు ఇందిరమ్మ గృహ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాలు ఇల్లు లేని నిరుపేదలందరికీ లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు. 22వ వార్డు ప్రజల తరపున షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నడి కూడ యాదగిరి యాదవ్, అర్జున్ లక్ష్మణ్, పిప్పళ్ళ వెంకటేష్, విజయ్, కింది భాయి మహేందర్, నరసింహులు, గుబ్బ శీను, మున్సిపాలిటీ సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక, వార్డ్ స్పెషల్ ఆఫీసర్ సాయి ప్రియ, భాస్కర్, ఆర్పీ అనురాధ, కాలనీవాసులు చంద్రకళ, లావణ్య, సుశీల, లక్ష్మి బాయి, స్వరూప, భరతమ్మ, స్వప్న, రాజు, లక్ష్మణ్, వంటల వెంకటేష్, బుచ్చయ్య, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు..

# నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండాగా ముందుకు వెళ్తున్నా !

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 184 కోట్ల మంజూరు**

**చటాన్ పల్లి వద్ద పెద్ద ఎత్తున సంబరాలు**

**సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన స్థానికులు**

**ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన కార్యకర్తలు**

**చటాన్ పల్లి వద్ద కాంగ్రెస్ జన సభ**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలక వ్యాఖ్యలు**

**నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండాగా ముందుకు సాగుతా...**

**నేను మాటలు చెప్పడం కాదు పనులు చేసి చూపించడమే నాకు తెలుసు..**

**కొంత మంది కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు...**

**నిరాధరమైన, అసత్య ఆరోపణలకు అభివృద్ధితో సమాధానం చెబుతా**





షాద్ నగర్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసినా కొందరికి జ్ఞానం వస్తలేదనీ, ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసినా వెనకడుగు వేసేది లేదనీ నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండాగా ముందుకు వెళ్తానని షాద్ నగర్ మున్సిపాలిటీ కేంద్రంలో చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం ప్రభుత్వం 154 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఇది ఎంతో సంతోషకరమైన పరిణామం షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. చటాన్ పల్లి ఆర్ఓబి కోసం 184 కోట్ల మంజూరు లభించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక నేతలు రాజేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్ నేత్రుత్వంలో జరిగిన ప్రజాసభలో ఎమ్మెల్యే శంకర్ ను పలువురు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని శపదం పలికారు. గతంలో తప్పుడు నిర్ణయాలతో చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవంతరాలు ఏర్పడ్డాయని కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని పక్కనపెట్టి వ్యవహరించడంతో ఇబ్బందులు తలెత్తయని ఎమ్మెల్యే అన్నారు. ఒకాయన కాలేశ్వరం కడితే కూలిందని, ఇక్కడ మరొకాయన తన పరిజ్ఞానంతో తప్పుడు పద్ధతులతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మొదలెట్టారని ఎద్దేవా చేశారు. కేవలం కొందరికే ప్రయోజనం చేకూరేలా ఆనాడు పాలకులు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు తప్పుపట్టారని ఎన్నికల సమయంలో స్థానికులు ఈ తప్పులను తన దృష్టికి తేవడంతో తాను గెలిచాక తప్పకుండా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దుతానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వాస్తవంగా పాతికేళ్ల నుండి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఆనాడు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుండి నేటి వరకు కూడా ఈ బ్రిడ్జి విషయంలో ప్రజలు ఎదురుచూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నిత్యం తాను మంత్రులను పరిపాలన విభాగంలో ఉన్నతాధికారులను కలుసుకుంటూ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. కొంతమంది బ్రిడ్జి ఎలా కడతారో చూస్తామని స్థానికి కేఏ పాల్ లాంటి వాళ్లు మాట్లాడారని ఎమ్మెల్యే విమర్శించారు. బిజెపి నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి తనకు కొంత సహకారం అందించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 400 కోట్లలో మనమే 89 కోట్ల వరకు ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం కేటాయించుకోవడం జరిగిందని చెప్పారు. నేను మాటలు చెప్పడం కాదు పనులు చేసి చూపించడమే నాకు తెలుసు.. కొంత మంది కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. నిరాధరమైన, అసత్య ఆరోపణలకు నేను చేసే పనులతోనే సమాధానం చెబుతా అని ఎమ్మెల్యే అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసినా కొందరికి జ్ఞానం వస్తలేదనీ అలాంటి వారికి తప్పకుండా జ్ఞానం వస్తుందని తన ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రతిపక్ష నేతలకు చురకలు వంటించారు.

**బాబర్.... ఫైర్..**

చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం 184 కోట్ల రూపాయలు మంజూరు చేయడం గొప్ప విషయం అని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష తీరుపై ధ్వజమెత్తారు. కొంతమంది పార్టీ వ్యక్తుల ప్రాబల్యం కోసం ఈ ప్రాంత అవసరాలను పణంగా పెట్టడానికి ప్రయత్నించారని అర్థం పరదం లేని నిర్మాణాలు చేపట్టి ప్రజలకు నష్టం కలిగించే పనులు చేపట్టారని అన్నారు. కొంతమంది ఎమ్మెల్యే గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని అవి మానుకోవాలని హెచ్చరించారు. తమ ఎమ్మెల్యే నిస్వార్థపరుడని ఇతరులల ఎవరి ఆస్తులు గుంజుకోలేదని ఎవరిని ఇబ్బంది పెట్టలేదని ఎవరి భూములు లాక్కోలేదని ఎవరిపై తప్పుడు కేసులు బనాయించలేదని పరిపాలనలో ఎంతో నిజాయితీగా ఎమ్మెల్యే శంకర్ ఉంటారని అన్నారు. కొంతమంది పాలనను అడ్డం పెట్టుకొని వారి కొడుకుల చేత దుర్మార్గ పాలన చేయించారంటూ బాబర్ ఫైర్ కావడం గమనర్హం.

### మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 184 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఈ ప్రాంత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే శంకర్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని పట్టణ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, స్థానిక నాయకుడు గడ్డమీది రమేష్, పొట్రీ వెంకటనారాయణలు ఎమ్మెల్యేను కొనియాడారు. చట్టంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఈ ప్రాంతంలో ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా నివాసం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇల్లు కట్టుకున్న ఎందరో ప్రభుత్వ ఉద్యోగులు బ్రిడ్జి లేని కారణంగా తమ ఉద్యోగాలకు ఆలస్యం అవుతుందని భావించి ఇండ్లు తక్కువ ధరలకు అమ్ముకొని వెళ్లిపోయారని చెప్పారు. ఇప్పుడు 184 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నందుకు ఈ ప్రాంత ప్రజలు అదేవిధంగా కొత్తపేట రూట్ లో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు అదేవిధంగా హైదరాబాద్ కు వెళ్లే ప్రజలు ముఖ్యంగా జేపి దర్గాకు వెళ్లే భక్తుల తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారు పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్,స్వర్వర్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి,ఇబ్రహీం, జ్రుమద్ ఖాన్, ప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, జాహిని, కుమార్, శ్రీకాంత్ రెడ్డి,సందీప్ రెడ్డి,రవి భాస్కర్, రాజు, విజయ్, కృష్ణ రెడ్డి, రమేష్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్,కొప్పునూరి ప్రవీణ్, పులిమామిడి రాజేష్ గౌడ్, రవితేజ,మన్నె రవి,శ్రీనివాస్ రెడ్డి, వాసు, జగదీశ్,మాధువలు, శ్రీహరి గౌడ్,శేఖరప్ప,శంకర్, తదితరులు పాల్గొన్నారు..



## భోళా శంకరుడు కాదు.. భలే శంకరుడు..

**కాంగ్రెస్ నేతల ప్రశంసల జల్లు..**

**చటాన్ పల్లి వంతెన మంజూరు పై కృతజ్ఞతలు..**

**సాహసికుడుగా.. సాధకుడుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రశంసలు**

లక్ష్యాన్ని నెరవేర్చుకోవడమే కాదు.. లక్షణంగా ముందుకు సాగుతారు.. హామీలు ఇవ్వడమే కాదు.. అమలు అంకితభావంతో కృషి చేస్తాడు.. అచ్చమైన సేవకుడు.. అనుకున్నది చేసే సాధకుడు.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై కాంగ్రెస్ నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. ఎంతో కాలంగా జనం ఎదురుచూస్తున్న చట్టాలపల్లి పైవంతైన కు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో చటాన్ పల్లి గేటు వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పై కురిసిన ప్రశంసల వర్షం ఇది..

### మొత్తానికి సమస్య తీరింది..

**- గడ్డమీది రమేష్, చటాన్ పల్లి**



చటాన్ పల్లి వంతెన కారణంగా ఇక్కడ తరచూ గంటలకొద్దీ వాహనాలు ఆగిపోతుండడంతో చాలా ఇబ్బందులు పడ్డాం. చాలామంది ఈ ప్రాంతంలో తమ ఆస్తులను అమ్ముకొని వేరే చోటికి వెళ్లిపోయారు. మాకు వేరే గద్యంతరం లేక ఇక్కడే ఉండిపోయాం. ఇంత కాలానికి మా కల నెరవేరే బోతుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు..

### పోరాటం ఫలించింది..

**- రాజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్**



చటాన్ పల్లి రైల్వే గేట్ కోసం ఎప్పటినుంచో పోరాటం చేశాం. కానీ ఎంత ప్రయత్నించినా సమస్య సమస్యగానే ఉండిపోయింది. ఇక్కడి నుంచి షాద్ నగర్ కు వెళ్లే సమయంలో వేరే ప్రాంతాలకు వెళ్ళిపోవచ్చు. ముఖ్యంగా అంబులెన్స్ ద్వారా వెళ్లే రైలు తీవ్ర ఇబ్బందులకు కావాల్సి వచ్చింది. ఇంత కాలానికి ఈ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షనీయం..

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

**రాయికల్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్**



ఈ ప్రాంతంలో అత్యంత కీలకమైన సమస్య, తరచూ ఇబ్బందులకు గురిచేసిన సమస్య చటాన్ పల్లి రైల్వే గేట్. దీనికోసం చేయని ప్రయత్నం లేదు. ఇంత కాలానికి ముందుకు వచ్చి మా అందరి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను..

### ఇప్పుడు ఎవరికి నష్టం లేదు..

**చెంది తిరుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత**



గతంలో అండర్ పాస్ వంటి నిర్ణయాలతో కొంతమంది ఇండ్లు కూల్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు అలాంటిది ఏమీ లేదు. ఎవరికైనా నష్టం జరిగినా వారికి పరిహారాలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ వంతెన నిర్మాణం కోసం అవిశ్రాతంగా కృషిచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక అభినందనలు..

### చరిత్రలో నిలిచిపోతుంది..

**అగ్గునూరు విశ్వం, మాజీ పురపాలిక చైర్మన్**



షాద్ నగర్ నియోజకవర్గంలోనే అతిపెద్ద సమస్య ఈ రైల్వే గేట్. వివిధ గ్రామాలకే కాకుండా బైపాస్ మీదుగా మహబూబ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ రైల్వే గేటు పెద్ద శాపం. అలాంటిది దీనిపై ప్రత్యేక దృష్టి కేటాయించి నిర్మాణానికి కొనుక్కున్న ఎమ్మెల్యే కృషి సర్వత్ర అభినందనీయం..

### ఇది పేదోడి ప్రభుత్వం..

**పి. రఘు, గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్**



కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాళ్ల ప్రభుత్వం. పేదవాళ్లు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న వాటిని తీర్చడంలో ముందుంటుంది. అలాంటి పార్టీకి ఎమ్మెల్యేగా ఉన్న వీర్లపల్లి శంకర్ చటాన్ పల్లి గేటు ద్వారా స్థానికులు పడుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి చర్యలు తీసుకోవడం అత్యంత సంతోషకరమైన విషయం. నిజమైన పనితనం అంటే ఇది..

### నిరంతరం ప్రజాలోచనే..

**జమ్రుద్ ఖాన్, మైనారిటీ నేత**



నిరంతరం ప్రజల గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న చటాన్ పల్లి రైల్వే గేట్ మీద పై వంతెన నిర్మాణానికి మొత్తానికి కృషి చేశారు. అనుకున్నది సాధించారు. ఆయనకు అభినందనలు..

### ఎన్నో ఇబ్బందులు దూరమయ్యాయి

**దళిత యువ నేత జంగారి రవి**



చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని వెలిజర్ల గ్రామానికి వెళ్లే క్రమంలో అనేక ఇబ్బందులు ఏళ్ల తరబడి ఎదుర్కొన్నామని దళిత నాయకుడు జాంగారి రవి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో 184 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం గొప్ప విషయం అని వెలుజర్ల గ్రామం తరపున అదే విధంగా నియోజకవర్గ దళిత ప్రజల తరఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

## "మా ఎమ్మెల్యే శంకర్ మాటల మనిషి కాదు.. చేతల మనిషి!"

**బీసీ సేన చౌదరిగూడ మండల మహిళా అధ్యక్షులు ప్యాట జయ శ్రీకాంత్**




చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.184 కోట్ల రూపాయల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు బీసీ సేన చౌదరిగూడ మండల అధ్యక్షులు ప్యాట జయ శ్రీకాంత్. ఈ సందర్భంగా ఆమె శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ "మా ఎమ్మెల్యే మాట ఇచ్చిన పనిని అసలు వదలరు. ప్రజల కోసం నిద్ర లేని రాత్రులు, విశ్రాంతి లేని రోజులు గడుపుతూ అభివృద్ధిని నిజంగా కార్యరూపం దిద్దే నాయకుడు శంకర్ అని కొనియాడారు. ఎక్కడ అడ్డు ఉన్నా, ఎవరు అడ్డుపడ్డా, మేం చూసింది ఒక్కటే %- % నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చూపిన అంకితభావం. చటాన్ పల్లిలో ఆర్ఓబీ నిర్మాణం సాధ్యం కాకపోతుందేమో అనుకున్న సమయంలోనూ, శంకర్ ఆశ నింపారు -ఇప్పుడు ఆ ఆశను విజయంగా మార్చారు. ఒక నాయకుడి మీద ప్రజలకు గర్వంగా ఉండాలంటే,
ఆయన చేసిన పనులు చెప్పాలి - అలాంటి నాయకుడే మా ఎమ్మెల్యే శంకర్ మేము మా ప్రాంతంలో అభివృద్ధి రూపంలో బంగారు భవిష్యత్తు చూస్తున్నాం.ప్రజల నమ్మకానికి వ్యక్తికి దక్కిన గౌరవం ఇదేనని ఆమె పేర్కొన్నారు.

# ఇది రాజకీయాలకు అతీతం..

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్ రెడ్డి**

**ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ధన్యవాదాలు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు**



షాద్ నగర్ పట్టణ పరిధిలో అత్యంత కీలక సమస్యగా ఉన్న చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు మొత్తానికి గ్రీన్ సిగ్నల్ దొరకడం సంతోషకరమైన విషయం అని షాద్ నగర్ సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ రైల్వే గేటు నిర్మాణానికి రూ.184 నిధులు మంజూరు కావడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు భాగస్వామ్యాన్ని ఇవ్వడం ద్వారా ఇది పార్టీలకు అతీతమైన ప్రగతి కార్యక్రమంగా చెప్పవచ్చు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సభలో ప్రత్యేకంగా నా పేరును ప్రస్తావించినందుకు ధన్యవాదాలు. ప్రజా సంబంధిత సేవలకు నా సహకారం ఎలప్పుడూ ఉంటుంది. గతంలో కూడా భారతీయ జనతా పార్టీ ద్వారా రైల్వే గేటు సమస్యను పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పలు సందర్భాల్లో కలిసి పలు విజ్ఞాపన పత్రాలు కూడా అందజేసినట్లు ఈ సందర్భంగా మీడియాకు గుర్తు చేశారు. దాని ఫలితమే ఈ వంతెన మంజూరు. తాజాగా బాలారిష్టాలను దాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఈ వంతెన నిర్మాణానికి తుదిమెరుగులు దిద్దడం సంతోషకరమైన విషయం. భవిష్యత్తులోనూ ప్రజల ప్రగతి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ముందుకు సాగితేనే ప్రగతి ఆవిష్కరిస్తుంది. ఈ దిశగా ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించేందుకు, కేంద్ర ప్రభుత్వంతో అవసరమైన సహకారాన్ని అందించేందుకు భారతీయ జనతా పార్టీ తరపున ఎప్పుడూ ముందుంటాను అని శ్రీవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధాని మోడీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైల్వే అభివృద్ధికి 400 కోట్ల రూపాయలు కేంద్రం కేటాయించడం పట్ల భారతీయ జనతా పార్టీ అధినాయకులకు కేంద్ర మంత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లంపల్లి గ్రామంలో బీసీ సేన మహిళా కమిటీ ఎన్నిక

**బీసీ సేన మండల అధ్యక్షురాలు జక్కల జలజ**



ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో ఎల్లంపల్లి గ్రామ మహిళా కమిటీ ఎన్నుకోవడం జరిగిందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జక్కల జలజ మాట్లాడుతూ.. మహిళలందరూ 75 సంవత్సరాలు గడిచిన ఇంకా మనం వెనుకబాటులో ఉన్నామని ఇంకా మహిళలందరూ మేలుకోవాలని మహిళా సమాజాన్ని ప్రతి గ్రామాన ముందుకు నడిపిస్తూ ఏకం కావాలని కోరుకుంటూ ప్రతి మహిళకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వారందరికీ నేను ఉన్నానని వివరించారు. ఈ కార్యక్రమానికి ఇంతమంది విచ్చేసిన ప్రతి ఒక్క మహిళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ఫరక్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతిరాజ్ నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింలు ఫరక్ నగర్ మండల మహిళా కార్యదర్శి సరస్వతి మరియు గ్రామ మహిళ కమిటీ అధ్యక్షులు కందివనం అనిత ఉపాధ్యక్షులుగా గూడెం సుగుణమ్మ ప్రధాన కార్యదర్శి బోడంపాటి మాధవి కార్యదర్శిగా గున్న లక్ష్మమ్మ సహాయ కార్యదర్శి న్యాస నిలవేణి సభ్యులు మరియు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఫెడరేషన్ పోరాటాలు

**జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ గౌడ్ సైదులు**

**షాద్ నగర్ టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**

**షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా రాఘవేందర్ గౌడ్**

**ప్రధాన కార్యదర్శిగా నరేష్**








జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పోరాటాలు నిర్మిద్దామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ గౌడ్ సైదులు అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ నియోజకవర్గ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. శనివారం షాద్ నగర్ పట్టణ శివారులోని ఎన్హెచ్ 44 హెూటల్ లో టిడబ్ల్యూజేఎఫ్ నాయకుడు మల్లేష్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ సైదులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా జె. రాఘవేందర్ గౌడ్ (సూర్య), ప్రధాన కార్యదర్శిగా నరేశ్ (నవ తెలంగాణ). కోశాదికారిగా రమేశ్ (దిశ), ఉపాద్యక్షులుగా శీనయ్య, వెంకటయ్య, రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ గౌడ్, సలహాదారులుగా గోపాల్ కార్యవర్గ సభ్యులుగా మల్లేష్, మల్లికార్జున్, నరేందర్ గౌడ్, ప్రభాకర్, బాను లను ఏకగీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పారాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. జర్మలిస్తుల గుర్తింపు కార్డుల జారీ, ఇండ్ల స్థలాల వంటి అంశాలు మరుగున పడిపోయాయన్నారు. జర్మలిస్తులంతా ఏకమై తమ హక్కులను సాచించుకోవాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన షాద్ నగర్ డివిజన్ కమిటీ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యూనియన్ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్య క్రమంలో టిడబ్లూజేఎఫ నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు లక్కాకుల రమేష్, టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు సూర్య గణేశ్, దిశ సురేష్, నర్సింహారెడ్డి రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## శంకర్‌పల్లి మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ అవార్డు: మున్సిపల్ కమిషనర్ యోగేష్





**శంకర్‌పల్లి తెలుగు వెలుగు మే 24**

శంకర్‌పల్లి మున్సిపాలిటీకి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఉత్తమ పర్యావరణ పని తీరు అవార్డు రావడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ యోగేశ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ యోగేష్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు మున్సిపాలిటీలతో పాటు శంకర్‌పల్లి మున్సిపాలిటీకి ఈ అవార్డు దక్కిందని తెలియజేశారు. మాజీ చైర్ పర్సన్ శాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శంకర్పల్లిమున్సిపల్ ప్రజలకు గుర్తింపు వచ్చినందుకు ప్రజలు సంతోషంగా ఉంటారని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆడిటోరియం సనత్ నగర్ లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందించనున్నారని పేర్కొన్నారు.

# లారీ యజమానుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

**తెలంగాణ లారీ యజమానులు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్**

**జహీరాబాద్ బహిరంగ సభలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడి**



లారీ ట్రాన్స్పోర్ట్ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్లను నెరవేర్చేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ మీడియాకు తెలిపారు. జహీరాబాద్ బహిరంగ సభ సందర్భంగా తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి తమ డిమాండ్లను ముఖ్యమంత్రికి అందజేసినట్లు సాదిక్ తెలిపారు. ఇజమనుల సమస్యలను వివరించగలమన్న సింగల్ పర్మిట్ మరికొన్ని ముఖ్యమైన సమస్యల పైన వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. సంబంధిత మంత్రితో ఈ సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బహిరంగ సభలోని ముఖ్యమంత్రి దేవా రెడ్డి హామీ ఇచ్చారని, తమ సమస్యలను పరిష్కరిస్తారన్న హామీ పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అనేక సమస్యలతో రవాణారంగం కుదేలవుతుందని ట్రాన్స్పోర్ట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సయ్యద్ సాదిక్ తెలిపారు. తెలంగాణ లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ తరపున సమస్యలు వివరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..

## మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి సోదరుడు జనంపల్లి మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమము వనపర్తి జిల్లా లోని కొత్తపల్లి గ్రామంలో జరిగింది. కురు మూర్తి స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, చిల్డ్రన్ వెల్ఫేర్ చైర్మన్ సీత దయాకర్, అరవింద్ రెడ్డి జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు స్థానిక వివిధ పార్టీల నాయకులు పాల్గొని మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జె పురేందర్ రెడ్డి జే భాస్కర్ రెడ్డి నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది పాల్గొని మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

# కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత,జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికృష్ణ, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వం చేయించిన వాలంటీర్లకు సన్మానం...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గంలోని గ్రావిటీ హోటల్ లో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ క్రియా వాలంటీర్స్ తో జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ నేమూరి శంకర్ గౌడ్ కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, రాష్ట్ర నాయకులు ఆర్కే సాగర్, ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ రామకృష్ణ వీర మహిళా నాయకురాలు కావ్య ,శిరీష ,నిహారిక సభ్యత్వం నమోదు చేయించిన వాలంటరీలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం ఐడి కార్డులను నియోజకవర్గ ఇంచార్జ్ లకు అందజేయడం జరుగుతుందని, వారు సభ్యత్వం నమోదు చేయించుకున్న ప్రతి ఒక్క జన సైనికునికి, వీర మహిళకు వాలంటరీల ద్వారా వారం రోజులలో గౌరవంగా అందించే బాధ్యత తీసుకోవాలని , జన సైనికులు , వీర మహిళలు పార్టీ యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ మన పార్టీ సిద్ధాంతాలను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు తెలంగాణ రాష్ట్రంలో మరణించిన, గాయపడిన జన శ్రేణులకు సుమారు కోటి మూడున్నర లక్షలు బీమ జనసేన పార్టీ ఇవ్వడం జరిగినదని, జనసేన పార్టీ జన సైనికులకు ఇచ్చే బీమా భరోసా పద్ధతిని చూసి ఇతర పార్టీలు కూడ అనుసరిస్తున్నాయ నిరాబోయే రోజులలో ప్రతి గ్రామం, జిల్లాలలో, గ్రేటర్ హైదరాబాద్‌లొ బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు.కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40,000 పైచిలుకు సభ్యత్వాలు జరిగాయని , ప్రతి ఒక్క జన సైనికుడు తన సొంత డబ్బు 500 రూపాయలు కట్టి క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం గర్వించదగ్గ విషయమని, ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన జనసైనికులు, వీర మహిళలు వారికి అండగా నిలవాలని ,పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే రోజులలొ లక్షకు పైచిలుకుగా క్రియాశీలక సభ్యత్వం చేయించాలని జన శ్రేణులను కోరుకుంటూ ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్క జన సైనికులకు ,వీర మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందివ్వండి : చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పాపిరెడ్డి నగర్లోని రోడ్డు నంబర్ 3 సి బ్లాక్,3 బి బ్లాక్,4 బి బ్లాక్ 15 బి బ్లాక్ లలో మొదలు పెట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సిసి రోడ్ల పనులను వర్షాకాలము మొదలైనందున స్థానికులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి సదరు కాంటాక్ట్ సిబ్బందికి తెలిపారు. శేరిలింగంపల్లి శాసన సభ్యులు పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ,కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణల ఆదేశాల మేరకు బస్తి లోని సిసి రోడ్ల నిర్మాణ పనులను శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బందికి కాలనీ వాసులు మరియు కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,యాదగిరి మేస్త్రి,అక్కిరెడ్డి,



దామోదర్ రెడ్డి,అరుణ్ పంతులు,రఘుమా రెడ్డి,రాము గౌడ్,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ చారి, నర్సింహారెడ్డి,జగదీష్ ప్రసాద్,సర్వర్, మీన,వసంత దేవి స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ముగిసిన ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం





శంకర్పల్లి మండల పరిధిలో గల యూనివర్సల్ స్కూల్లో గత ఐదు రోజులుగా శంకర్పల్లి మండలానికి చెందిన 125 మంది %వా+ు% ఉపాధ్యాయులకు %ఖీూచీ% మరియు వృత్తి నైపుణ్యాల పెంపుదల, గుణాత్మక విద్య, పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించుటకు గల వివిధ అంశాల పట్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ ఈ ఐదు రోజులపాటు సాగిన శిక్షణా కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా, విజ్ఞానభరితంగా సాగిందన్నారు. మీరు తెలుసుకున్న విషయాలను రాబోయేటటువంటి విద్యా సంవత్సరం 2025-2026 లో అమలుపరిచి సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని, పెంపొందించాలన్నారు. అలాగే గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ బడుల్లో చేరేటటువంటి విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఉద్దేశించి తన సందేశాన్ని అందించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి సమాజం యొక్క భాగస్వామ్యాన్ని తీసుకొని విద్యా వ్యవస్థ నందు తెలంగాణ అగ్రస్థానంలో ఉండడానికి తగు ప్రణాళికలు రచించి తీవ్రంగా కృషి చేస్తున్నదని దానికి తగ్గట్లుగా మనం నడుచుకోవాల్సినటువంటి అవసరం ఉందని తెలియజేశారు ఈ సందర్భంగా శిక్షణ అందించినటువంటి రిసోర్స్ పర్సన్ ను అలాగే మండల విద్యాధికారిని %ూ=ఖ% శంకర్పల్లి మండల శాఖ పక్షాన సన్మానించడం జరిగింది.

# భర్తను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య

## కుటుంభీకులతో దేహశుద్ధి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**
మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన అబ్దుల్ హకీజ్ అనే వ్యక్తి మరో మహిళ అయిన భవాని అనే స్త్రీతో అక్రమ సంబంధం నెరపుతూ భార్యకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికాడు. దీంతో హకీజ్ భార్య ఫాతిమా కుటుంబ సభ్యులతో కలిసి వారిని పట్టుకొని బంధించి దేహశుద్ధి చేశారు. ఈ క్రమంలో భార్య ఫాతిమా మాట్లాడుతూ నా భర్త హకీజ్ భవాని అనే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని తనను వేధింపులకు గురిచేస్తున్నాడని, రెండేళ్ళుగా తనను, మాకు గల ఇద్దరు పిల్లల్ని పట్టించుకోవట్లేదని వాపోయింది. అక్రమ సంబంధం కారణంగానే తనకు భర్తదూరమయ్యాడని తనకు న్యాయం చేయాలంటూ కోరింది.

# వృద్ధులకు అన్న ప్రసాద కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లిలోని వసంత్ నగర్ కి చెందిన 'సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యుమానిటీ)' సంస్థ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్ర మంలోవృద్ధులకు శనివారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అమెరికాలోని న్యూజెర్సీ వాస్తవ్యులు శరత్ సూరగన, సుభాషిణి సూరగన దంపతులు తమ కుమారుడు విక్రాంత్ సింహ సూరగన జన్మదిన సందర్భంగా ఈ సేవా కార్యక్రమానికి విరాళం అందించారు. కుటుంబ సభ్యులకు దూరంగా ఓల్డేజ్ హోమ్ లో ఒంటరిగా ఉంటున్న వృద్ధులకు అందరూ సాయం అందించాలని సంస్థ అధ్యక్షుడు రాణాప్రతాప్ సూరగన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు రాజేశ్వరి, సేవ్ ఎ లైఫ్ సంస్థ తరపున అనసూయ సూరగన పాల్గొన్నారు.

# బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ చేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని వెంకటేష్ గౌడ్ ఆకాంక్షించారు.

# మాల జంగం కులస్తుల స్మశాన వాటికలో మౌలిక వసతుల పనుల ప్రారంభం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బాలానగర్ డివిజన్ పరిధిలోని చరబండ రాజు కాలనీలో ఉన్న మాల జంగం కులస్తుల స్మశాన వాటికలో మౌలిక వసతుల పనులకు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం ఏయి ఆశ ,వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి,పంజా రాంచందర్ ముదిరాజ్, మొహమ్మద్ ఖాజా,దేవులపల్లి కృష్ణమూర్తి,ఎన్.వి.రత్నం,ప్రేమ్ కుమార్, చెరబండ రాజు నగర్ అధ్యక్షులు సంద్రా సునీల్ కుమార్,%జ౧% సాగర్,కె.యాదగిరి,మాల జంగం సభ్యులు అమర్నాథ్ ,గౌడి యోగేష్, గౌడి వీరేశం, గౌడి సోమనాథ్, గౌడి బసవరాజ్, గౌడి కోటేష్, గౌడి దేవేందర్, గౌడి చిరంజీవి, గౌడి కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో బోర్వెల్ పనులకు శంకుస్థాపన చేసిన బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ మాధవరం కృష్ణ రావు ఆదేశాల మేరకు ఆల్విన్ కాలనీ లోని శ్రీ భ్రమరంభా మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో బోర్వెల్ పనులకు బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు శనివారం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, సమ్మా రెడ్డి, గోపాల్ రెడ్డి, సంబ మూర్తి, ఎండి ఇస్మాయిల్, సాయి గౌడ్, తేజ, శ్రీను పాల్గొన్నారు.

# కూకట్పల్లి ఏసీబీ రవి కిరణ్ కి అభినందనల వెల్లువా...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి డివిజన్ ఏసీపీగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రవికిరణ్ రెడ్డిని పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఏసీపీ రవికిరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు.

# డబుల్ బెడ్ రూమ్ లో నయా దందా

**ఓ పార్టీ నాయకునిగా చెలామణి అవుతూ వసూళ్ళకు తెర లేపిన వైనం....**

**మునిసిపల్ కమిషనర్ కు పిర్యాదు చేసిన బాధితులు.**

**శంకర్ పల్లి : తెలుగు వెలుగు మే 24**
శంకరపల్లి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూంలలో కొంత మంది కలిసి కొత్త దందాకు తెర లేపారు.అత్యంత నిరుపేదలకు,దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఎక్కడ కూడా ఇల్లు లేని వారికి శంకర్ పల్లిలో వీటిని కేటాయించారు. అయితే ఈ డబుల్ బెడ్ లో ఉండాలంటే నెలకు 1000 ఇవ్వాల్సిందే అని ఒక అసోసియేషన్ ను ఏర్పాటు చేసిన కొందరు స్థానిక ఒక నేతతో కలిసి అక్రమ వసూళ్ళకు తెర లేపారు... గత కొన్ని నెలలుగా సుమారు వెయ్యి కి పైగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లలో ప్రతి నెల వేయి రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ డబ్బులతో ఎలాంటి పనులు చేపట్టలేదు సరికదా ఎలాంటి లెక్కలు కూడా లేకుండా ఒక అధికారితో కుమ్మక్కై పంచుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే నివాసం ఉంటున్న వారితో పాటు ఖాళీగా ఉన్న వారి వద్ద నుండి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారు. డబుల్ బెడ్ రూంలో లో లేని వారికి కూడా నెలకు ?1000 ఇవ్వాల్సిందే లేకుంటే మీ డబుల్ బెడ్ రూమ్ క్యాన్సిల్ అవుతుందని బెదిరింపులకు దిగుతున్నారు.వీరికి డబుల్ బెడ్ రూమ్ లో అధికారితో కుమ్మక్కుఅయి అందిన కాడికి దండుకుంటున్నారు. నిరుపేదలు ఇంటికి కట్టుకోవద్దని ప్రభుత్వం వీరికి డబుల్ బెడ్ రూమ్ కేటాయిస్తే మీరు మాత్రం డబుల్ బెడ్ రూమ్ మెయింటెనెన్స్ పేరుతో కిరాయి వసూలు చేస్తున్నారు, ఇక్కడ నివసిస్తున్న వారు ప్రతినెల చెత్త బండ్ల వాళ్లకి డబ్బులు చెల్లిస్తున్న కొత్తగా 1000 రూపాయల చేయడం దారుణమని అంటున్నారు, ఇప్పటికే నాలుగు ఐదు నెలల నుంచి వెయ్యి రూపాయల వసూల్ నంద






నడుస్తున్నది, శంకర్ పల్లి మండలం మహాలింగాపూర్ గ్రామానికి చెందిన మునీర్ ఖురేషి ఈ వసూల్ దందా కు మునీర్ సూత్రదారి, అదే మునీర్ కురేషి ఇపుడు వేయి నుంచి 6 వందలకు తగ్గించి ఇవ్వాలని ఒక ఫ్లెక్సీ పెట్టడంతో అధికారులు చర్యలు చేపట్టారు.వాటిల్లో నివాసం ఉంటున్న వారు మునిసిపల్ కమిషనర్ కు పిర్యాదు చేయటంతో ఈ విషయం బయటపడింది. అలాగే ఇందులో మునీర్ ఖురేషి తోపాటు మరి కొంత మంది ఉన్నారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ యోగేష్ నాయక్ వివరణ అడుగగా విచారణ చేపట్టి ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

### ఋణాలు తీసుకొని చెల్లించని వారిపై

## కఠిన చర్యలు :కలెక్టర్ పి ప్రశాంతి

**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):**



దిఏపీపీ మిల్స్ ఎంప్లాయిస్ మల్టిపర్పస్ సహకార సంఘం లి.నెం.డి.1426, రాజమండ్రిలో ఋణాలు తీసుకుని చెల్లించకుండా రిటైర్ అయినటువంటి వారిపైన,ప్రస్తుతం ఉద్యోగులుగా ఉన్న వారిపైన చట్టప్రకారం ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం సహకార శాఖ అధికారులను ఆదేశించారు.ఋణాలు తీసుకుని చెల్లించకుండా ఉన్న వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని,తప్పు తెలుసుకుని వెంటనే ఋణాలు చెల్లించాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ బకాయిలు వసూలు ద్వారా సంఘంలో సొమ్ము దాచుకున్న డిపాజిటర్లకి త్వరగా చెల్లింపులు జరగడానికి తగిన చర్యలు తీసుకోవాలని సహకార శాఖ అధికారులకు సూచించారు. ఈ చర్యలు నిర్ణీత కాలపరిమితితో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత బాకీదారులు అందరికీ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టం,1964 ప్రకారం నోటీసులు తయారు చేసి వారం రోజుల్లోగా అందరికీ అందేటట్లు చర్యలు తీసుకోవల్సిందిగా జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు.నిబంధనలకు విరుద్ధంగా అర్హత మించి ఋణాలు పొందిన వారందరిపై లీగల్ చర్యలు తీసుకోవాలని వాటి వసూలుకు కఠినమైన చర్యలు చేపట్టవలసిందిగా కూడా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు జారీ చేసారు.

## “ప్రస్తుతం యువత ఆరోగ్యంపై చైతన్యంతో ముందుకు సాగుతోంది




జిన్నారం గ్రామంలో కాంగ్రెస్ యువనేత బౌరంపేట్ చంద్రకాంత్ కొత్తగా ఏర్పాటు చేసిన “చందు ఫిట్నెస్ స్టూడియో జిమ్‌ను సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా గారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ప్రస్తుతం యువత ఆరోగ్యంపై చైతన్యంతో ముందుకు సాగుతోంది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నదాని ప్రాధాన్యతను మనం మరచిపోకూడదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫిట్నెస్ సెంటర్లు స్థాపించడం అభినందనీయమైన పని,” అని చెప్పారు.

## ముగిసిన నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 36వ జాతీయ స్థాయి సాంఘిక నాటికల పోటీలు

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**









అనపర్తి మండలం రామవరంలో నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 36వ జాతీయ స్థాయి సాంఘిక నాటికల పోటీలు ఈనెల 21న మంత్రులు, ఎమ్మెల్యేలు,అతిరథ మహారథుల చేతుల మీదుగా ప్రారంభం కాగా కళాపరిషత్ అధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 24 వరకు అత్యంత వైభవంగా సాంఘిక నాటిక పోటీలు జరిగాయి. తొలి రోజు జనరల్ బోగీలు, కిడ్నాప్, రెండవ రోజు చీకటి పువ్వు, బ్రహ్మ స్వరూపం, నాన్న నేనొచ్చేస్తా సాంఘిక నాటికలు, మూడో రోజు విడాకులు కావాలి, కొత్త పరిమళం సాంఘిక నాటికలు ప్రదర్శించగా ప్రతి నాటిక కళాభిమానులను వీనులవిందు చేసాయి. ఇక చివరి రోజైన 4 వ రోజు పలువురు ప్రముఖులను సత్కరించి “చిగురు మేఘం” నాటిక అనంతరం బహుమతి ప్రదానోత్సవం చేశారు.ముఖ్య అతిథులుగా రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్రబాబు, రాజానగరం, అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, నల్లమిల్లి మనోజ్ రెడ్డి, రాష్ట్ర సిమెంట్ డైరెక్టర్స్ కడలి ఈశ్వరి, తుమ్మల పద్మజ, ప్రముఖ శిల్పి వడయార్ పాల్గొన్నారు.కాగా చివరి రోజు ప్రదర్శించిన చిగురు మేఘం నాటిక అందరినీ ఆకట్టుకుంది.

**ఆహుతులను ఆలోచింపచేసిన “చిగురు మేఘం”**

వైద్యులు పల్లెల నుంచి ఎదిగి, నగరాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు పెట్టి ధన సంపాదనే ముఖ్యంగా భావించి పేదల వైద్య సేవలు మర్చిపోతున్నారనే ఇతివృత్తంతో సాగిన ‘చిగురు మేఘం’ నాటిక ఆహుతులను ఆలోచింపజేసింది.నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 36 వ జాతీయ స్థాయి సాంఘిక నాటిక పోటీల్లో భాగంగా చివరి రోజు శనివారం ప్రదర్శించిన “చిగురు మేఘం” ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.కావూరి సత్యనారాయణ రచించిన ఈ నాటకానికి ఏపూరి హరిబాబు దర్శకత్వం వహించారు.స్వయంగా పేదలైన తల్లిదండ్రులే కార్పొరేట్ ఆసుపత్రులకు వస్తే వారిని ఏ విధంగా ఇబ్బందులకు గురిచేసిందీ ఈ నాటిక తెలియజేస్తుంది. కార్పొరేట్ నుంచీ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి సేవలు చేసిన వైద్యుల జీవితం ధన్యం అనే సందేశంతో ఈ నాటకం పూర్తవుతుంది.

## మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు( ఏర్గట్ల మండల)**
ఈరోజు ఎయిర్ గట్ల మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు ఘనముగా జరిగినవి. ఈ సందర్భముగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మరియు టౌన్ కాంగ్రెస్ నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. మహేష్ అన్నకు అనుకూలముగా నినాదాలు చేస్తూ టపాకాయలు కాల్చారు. మహేశన్న మన జిల్లా వారు కావటం మనందరికీ గర్వముగా యుందని టీపీసీసీ హోదాతో పాటు మరింత ఉన్నత స్థాయిలో యుండాలని ఎదగాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నారు. ఇట్టి కార్యక్రమములో మండల కాంగ్రెస్ మరియు టౌన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు - జై కాంగ్రెస్ - జై మహేశన్న



## విద్యాబోధన అత్యుత్తముగా ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు




**తెలుగు వెలుగు ( ఏరుగట్ల మండలం)**
నిజామాబాద్ జిల్లా ఎయిర్ గట్ల మండలంలోవిద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి -ఎంఈఓ ఆనంద్ రావు ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన అత్యుత్తముగా ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని, విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండడానికి ప్రాథమిక విద్య నిరంతరం ఉపయోగపడుతుందని, మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఆనంద్ రావు తెలిపారు. గత ఐదు రోజుల పాటు జరిగిన ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ, శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను తప్పకుండా పాఠశాలలో ఆచరించాలని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాటుపడాలని తెలపడం జరిగింది. తెలంగాణ విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయులకు గొప్ప వరం లాంటిదని తెలిపాడు. గత ఐదు రోజులుగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన మండల రిసోర్స్ పర్సన్స్ శ్రీ ఇమాముద్దీన్, గౌతమి ,ప్రియదర్శిని మరియు అజయ్ లను అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలతో లబ్ధి

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలతో లబ్ధి చేకూర్చడమే తన లక్ష్యమని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నా రు. శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రతి అర్హుడు ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం కర్తవ్యంగా భావించి సేవ చేస్తున్నానన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకుని వాటిని నెరవేర్చే క్రమంలో రాబోయే మూడున్నర సంవత్సరాలలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా బాధ్యత వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరలతో సామాన్యుల కుదేలు

**హైదరాబాద్:** ఏం కొనేటట్టు లేదు..ఏంతినేటట్టు లేదు.. అన్నచందగా మారింది బీజేపీ పాలన తీరు. ఒక వైపు పప్పు, ఉప్పులు మొదలు కొని పెట్రోల్,డీజల్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం మరోసారి వంట గ్యాస్ ధరను అమాంతం పెంచేసింది. ఎన్నడూలేనివిధంగావంటగ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంచడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. ఓ వైపు పెట్రోల్ ,డీజల్ ధరలు సెంచరీకి చేరువలో ఉండగా, గ్యాస్ ధర 1200 చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుకుంటూ పోవడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలు సామాన్య ప్రజలను నట్టేట ముంచేలా ఉన్నాయి. కొవిడ్ నేపథ్యంలో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ప్రస్తుత తరుణంలో గ్యాస్ సిలిండర్ ధరలు గుదిబండలా మారు తున్నాయి. తాజాగా వంట గ్యాస్ సిలిండర్ రూ.50 ప్రస్తుతం సిలిండర్ ధర రూ.1155 రూపాయలకు చేరుకుంది. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు మున్ముందు మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజలు బాహాటంగానే విమర్శిసు_్తన్నారు. మోదీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకు న్నాం. కానీ అసలు గరీబోళ్లకే గండి పడేటట్టు ధరలు పెంచుతు న్నారు. వంట గ్యాస్ ధర పెంచు కుంటూ పోతే మాలాంటి వారి పరిస్థితి ఏమిటి? కరోనా సమయంలో పనులు లేక పాయే. కూలీ పని చేసి బతుకుతున్నాం. పట్టణాలల్లో క్టటెల పొయ్యిలు పెట్టే పరిస్థితి లేదు. సీటు ఎక్కే దాక మంచి మాటలు చెప్పి, ఎక్కినంక బీజేపోళ్లు ధరలు పెంచుతున్నరు. మస్తు మంది ధరలు పెంచి, ప్రజలకు ఇబ్బంది పెట్టిన పార్టీలు, నాయకులు మళ్ల గెలువలే, ఇప్పుడు ధరలు పెంచుకుంట పోతే ఎలక్షన్లలో గుర్తు పెట్టు కొని గద్దె దించుడు ఖాయం.

# మానసిక దౌర్బల్యంలో విపక్షాలు !

భారత్ అన్న పేరును కూడా జీర్ణించుకోలేని దుస్థితి, దౌర్భాగ్య స్థితిలో మన దేశంలోని విపక్షాలు ఉన్నాయి. వారి కిచిడీ కూటమికి పెట్టుకున్న ఇండియా పేరును చూసి భయపడి .. ఇండియా స్థానంలో భారత్ పేరును పెట్టుకున్నారని అంటూ ఆ కూటమి నేతలు చేసిన విమర్శలు చూస్తుంటే వీరు మన నేతలుగా ఉన్నందుకు సిగ్గుపడాలి. తనకుతాను ఓ గొప్ప మేధావిగా వర్ణించుకునే జైరామ్ రమేశ్ చేసిన విమర్శలు సిగ్గుతో తల దించుకునేలా ఉన్నాయి. అలాగే తానూ మేధావిననని ప్రకటించుకునే ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసిన నవ్వుల పాలయ్యారు. మన సంస్కృతి సంప్రదాయాలను సవాల్ చేస్తున్న డిఎంకె అధినేత స్టాలిన్ కూడా ఇలాగే వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల ఐక్యతా బలాన్ని బీజేపీ గుర్తించిందని, అందుకే ఇండియా అనే పేరు వింటేనే భయపడుతోందని స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఆయన మానసిక దౌర్బల్యాన్ని సూచిస్తోంది. నిజానికి భారతదేశం అన్నది ఇవాళ కొత్తగా వచ్చిచేరలేదు. ప్రధాని మోడీ దీనిని ఎక్కడి నుంచో ఎత్తుకుని రాలేదు. ఇండియా పేరును భారత్‌గా మోడీ ఏమీ తర్జుమా చేయలేదు. భారత్ అన్న పదం కొత్తగా వచ్చినట్లుగా గగ్గోలు పెడుతున్న నేతలు ఇది గమనించి వ్యాఖ్యలు చేసివుంటే గౌరవంగా ఉండేది. అలాకాకుండా వారు చేసిన వ్యాఖ్యలు...దేశాన్ని అవమానించినట్లుగానే భావించాలి. ఇండియా పేరుని భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వాదనలో అర్థం లేదు. రాజ్యాంగంలోనే భారత్ పేరు ప్రస్ఫుటంగా ఉంది. సెప్టెంబర్ 9న జీ 20 సదస్సు ముగియనుంది. ఈ సందర్భంగా విపక్షాలకు ప్రత్యేక విందుకు ఆహ్వానించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే...ఈ ఆహ్వానపత్రికలో భారత్ అని ఉండటంపై విపక్షాలు మండి పడుతున్నాయి. ఇండియా అంటే భారత్ అన్న సోయి కూడా లేని విపక్షాలు తమ కిచిడీ కూటమి పేరు ఇండియా కావున పేరు మార్చారని చేస్తున్న వితండవాదం నవ్వు తెప్పించేదిగా ఉంది. మన దేశం పేరును ఆంగ్లంలోనూ' ఇండియా'నుంచి ' భారత్ మార్చబోతున్నారని గగ్గోలు చేస్తున్న వారు..భారత్ అన్న పదం ఇంగ్లీష్‌లోనూ పలికితే వచ్చే నష్టం ఏమిటన్నది అర్థం కావడం లేదు. దేశాన్ని ఏలిన, రాష్ట్రాలను ఏలుతున్న కాంగ్రెస్, ఆప్, టిఎంసి, డిఎంకె తదితర పార్టీలు పిచ్చిపట్టినట్లుగా చేస్తున్న వాదనలు, వ్యాఖ్యలు దేశాన్ని అవమానించేవిగా ఉంటున్నాయి. భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జి20 శిఖరాగ్ర సదస్సు దేశరాజధాని న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నేతలు హాజరు అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే వీరికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 9న వీరికి ప్రత్యేక విందుఏర్పాటు చేశారు. ఈ విందు కోసం ఇప్పటికే రాష్ట్రపతి భవన్‌నుంచి అతిథులకు ఆహ్వానాలు అందాయి. అయితే ఈ ఆహ్వానంపై 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా ' ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించి ఉండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమకు అందిన ఆహ్వానంలో ఈ మార్పును గుర్తించిన కాంగ్రెస్ పారీ టట్విట్టర్ వేదికగా కేందప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.నిజానికి ప్రసిడెంట్ అన్న పదం కూడా తొలగించి అధ్యక్ష్ అన్న పదం జోడించి ఉంటే బాగుండేది. పూర్తి భారతీయూకరణ జరిగేది. 'రాజ్యాంగం లోని ఆర్టికల్ 1లో ఇంతకు ముందు 'ఇండియా: అది భారత్' అని ఉంటుంది. అటు జి20 సదస్సు కోసం రూపొందించిన బుక్‌లెట్‌లో కూడా దేశం పేరును 'భారత్'గా పేర్కొన్నారు. ' భారత్, మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అందులో రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందు కున్నాయి. ఆంగ్లంలో నూ 'ఇండియా'నుంచి 'భారత్'గా పేరు మారుస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్యాంగంలో 'ఇండియా: దట్ ఈజ్ భారత్'అని ఉండగా.. ఇకపై ' భారత్' అని మాత్రమే ఉండేలా సవరణ చేయనున్నట్లు తెలుస్తోంది. పేరు మార్పుతో ఉలిక్కిపడ్డ ఇండియా కూటమి నేతలు తమకు తోచిన వ్యాఖ్యలను చేసారు. రాష్ట్రాల సమాఖ్య పైనా జరుగుతున్న దాడి అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా కేంద్రంపై ధ్వజమెత్తారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహా ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు కూడా కేంద్రం తీరుపై తమకు తోచిన విధంగా మండిపడ్డారు. ఈ నెల 18నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరో వైపు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడాదీనిపై ఓ ట్వీట్ చేశారు.' రిపబ్లిక్ ఆఫ్ భారత్..మన నాగరికత అమృత్‌కాల్ వైపు వేగంగా అడుగులు వేస్తుండడం గర్వంగా ఉంది' అని రాసుకొచ్చారు. దేశం పేరు మార్పుపై వస్తున్న ఊహాగానాలకు ఈ ట్వీట్ మరింత బలం చేకూర్చినట్లు అయింది. కేంద్రంలోని అధికార ఎన్‌డిఎ కూటమిపై పోరుకు జట్టు కట్టిన విపక్షాలు తమ కూటమి పేరును ' ఇండియా' అని ప్రకటించిన విషయం తెలిసిందే. దేశం పేరు మీద తమ కూటమికి పేరు పెట్టుకోవడంపై అప్పట్లో బిజెపి నేతలనుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత దేశం పేరును 'భారత్'అని మార్చాలంటూ డిమాండ్లు కూడా వినిపించాయి. నిజానికి మనదేశం పేరు భారత్ అని..దానిని కొనసాగిం చాలని మేధావులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా ఇదే వాదన చేశారు. ఈ క్రమంలోనే దేశం పేరు మార్పుపై ఊహాగానాలు రావడంతో రాజీకీయ నేతలు ఉలిక్కి పడ్డారు. దేశానికి ఏదో ప్రమాదం జరిగిందన్న రీతిలో మాట్లాడారు. దేశం పేరును భారత్‌గా ఉచ్ఛరిస్తే లేదా పలికితే లేదా రాసుకుంటే.. లేదా మార్చుకుంటే విపక్షాలకు వచ్చిన ఇబ్బంది ఏమిటని దేశ ప్రజలు నిలదీయాల్సి సమయమిది. వారి కుహనా రాజకీయాలను తూర్పారా బట్టాలి. ప్రతిదానికి యాగీ చేసే వారిని ఎక్కడిక్కడ నిలదీసి అడగాల్సి ఉంది. హిందీలో 'జనగణమన అధినాయక జయహే భారత్ భాగ్య విధాత' అని చదువుతాం. దీనిని మార్చు కుందామా అన్నది విపక్షాలు చెప్పాలి. ఇండియన్ ముజాహిదీన్, ఈస్ట్ ఇండియా కంపెనీ కూడా తమ పేర్లలో ఇండియాను చేర్చాయి. ఇలాంటి పేర్లు సమంజసమేనా అన్నది విపక్షా నేతలు వెల్లడించాలి. ఇదే ఎజెండాతో వారు ఎన్నికలకు వెళ్లాలి. ప్రజలను భారత్ అన్నందుకు మోడీని తిరస్కరించాలని ఓట్లు అభ్యర్థించాలి. అప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో కూడా తెలుస్తుంది.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే సోనియా లక్ష్యం

**- ఇండియా కూటమి నేతలు ఇందుకు అంగీకరిస్తారా - రాజకీయ సమీకరణలో కాంగ్రెస్ ప్రేక్షకపాత్ర !**



**హైదరాబాద్:** దేశంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బిజెపి ముక్త భారత్ కోసం గట్టిగా నినాదం ఇచ్చిన కెసిఆర్ ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఆ నినాదాన్ని ఇండియా నేతలు అందుకున్నారు. అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్, రైతురాజ్యం అంటూ కెసిఆర్ తన నినాదాన్ని మొదలు పెట్టినా అది తెలంగాణ దాటి వెళ్లలేకపోయింది. తెలంగానలో అమలవుతున్న ఉచితవిద్యుత్ పథకాన్ని దేశమంతా విస్తరిస్తామని కూడా ప్రకటించారు. అయినా ఎక్కడా స్పందన రాలేదు. తెలంగాణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కెసిఆర్ ముందుగా ఇంటి సమస్యలపై దృష్టి సారించాల్సి ఉంది. బీహార్‌లో నితీశ్ కుమార్ కూడా బిజెపితో తెగదెంపులు చేసుకున్నాక ఇండియాతో జట్టుకట్టారు. ఆయన కూడా గట్టిగానే బిజెపి ముక్త భారత్ అన్న గళం వినిపిస్తున్నారు. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, బెంగాల్లో మమతా బెనర్జీ, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ వంటి నేతలు బిజెపి వ్యతిరేక నినాదాలను గట్టిగా వినిపిస్తున్నారు. వీరంతా ఒక్కతాటిపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడి మోడీ ముక్త భారత్ అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు. దేశ రాజకీయాలను దశాబ్దాల పాటు శాసించిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు చుక్కాని లేని నావలా తయారైంది. దేశంలో జరుగుతున్న పరిణామాలను అది పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ఇంటి సమస్యలతోనే ఆ పార్టీ సతమతమవుతోంది. నాయకత్వ సమస్య ప్రధానంగా పార్టీని వేదిస్తోంది. ఎవరు నాయకుడంటే చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. ఇంటిని చక్కబెట్టుకునే పనిలో ఉండగానే సీనియర్లు ఒక్కక్కరూ పార్టీని వీడారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఆ పార్టీ ఉంది. అందుకే మోడీ వ్యతిరేక కూటమికి సంబంధించిన వ్యవహారాల్లో పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అన్ని పార్టీలను కూడగట్టే పనికూడా నితీశ్ లాంటి వారు చేసిపెట్టారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హత్యానంతరం కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలహీనపడిపోవడం మొదలైంది. పివి పగ్గాలు చేపట్టాక కాంగ్రెస్ బలంగా తయారైనా అర్జున్ సింగ్, సీతారామ్ కేసరి, మాధవరావు సింధియా లాంటి వారు ఆయన కుర్చీకి ఎసరు పెట్టారు. సోనియాగాంధీ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం కొనసాగినంత కాలం పివిని పూర్తిగా పక్కన పెట్టింది. అదే పార్టీకి శాపంగా మారింది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినప్పటికీ ఆ పార్టీ పునాదులు బలహీనపడటం మొదలైంది. వృద్ధ జంబుకాల కౌగిలిలో ఉన్న పార్టీ ఆ తర్వాత యువతతో సంబంధాలు కోల్పోతూ వచ్చింది. అధ్యక్ష పదవిని కూడా కర్గేకు అప్పగించినా... సోనియా రాహుల్ పెత్తనంలోనే పార్టీ నడుస్తోంది. పోయిన ఇమేజ్‌ను కాపాడుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ ఇండియా కూటమిలో చేరింది. దశాబ్దాలపాటు అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అనేక అవలక్షణాలు ప్రవేశించాయి. తమకు తిరుగు లేదన్న ధోరణిలో ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడంతో ఇప్పుడు పూర్తిగా చచ్చుపడి పోయింది. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కన్నూమిన్నూ కానక వ్యవహరించింది. అధికారంలో ఉన్నప్పుడు నియంతృత్వ పోకడలకు పోయిన కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలకు ప్రథమ శత్రువుగా మారింది. పలు సందర్భా లలో లెఫ్ట్ రైట్ అన్న తేడా లేకుండా ప్రతిపక్షాలు అన్నీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సంఘటితమయ్యాయి. అదే సమయంలో వివిధ రాష్ట్రాలలో బలమైన నాయకులను కాంగ్రెస్ పార్టీ దూరం చేసుకుంటూ వచ్చింది. యూపీఏ హయాంలో పార్టీ అధిష్ఠానం చుట్టూ కోటరీ చేరి పార్టీకి చేటుచేశారు. పార్టీ నాయకత్వంలో నిబద్దత కొరవడటంతో అనేక మంది కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడుతూ పార్టీని దెబ్బతీశారు. 2014 ఎన్నికల నాటికి నరేంద్ర మోదీ తెర మీదకు రావడంతో ఆయన రాజకీయ ఎత్తుగడలను గ్రహించలేకపోయిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో రెండవసారి ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. రాహుల్ గాంధీ అస్త్ర సన్యాసం చేయడంతో పార్టీలో పట్టు సడలింది. పార్టీకి అండగా నిలవాల్సిన యువ నాయకుడు రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపట్టడానికి నిరాకరించడంతో ఉన్న నాయకులు కూడా నమ్మకం కోల్పోయారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చుక్కాని లేని నావలా తయారైంది. అప్పటి వరకు కాంగ్రెస్‌లో గబ్బిలాల్లో పట్టుకుని అధికారాన్ని పొందిన సీనియర్లు తమ నిజస్వరూపం బయట పెట్టుకోవడం మొదలు పెట్టారు. పార్టీలో యువ నాయకత్వం ఎదగడంలో సైంధవ పాత్ర పోషించినవారే అధిష్ఠానాన్ని తప్పుబట్టడం మొదలెట్టారు. ఈ క్రమంలో అనేకమంది మెల్లగా జారుకున్నారు. మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్‌కు అధికారం అప్పగించడంతో జ్యోతిరాదిత్య సింధియా కినుక వహించి చివరకు భారతీయ జనతా పార్టీలో చేరి ప్రస్తుతం కేంద్ర మంత్రి అయ్యారు. రాజస్థాన్‌లో కూడా ఇంచుమించు ఇదే పరిస్థితి. సచిన్ పైలట్ పార్టీలో కీలక నేతగా ఎదిగినా, ఆయన నాయకత్వ లక్షణాలను గుర్తించని కాంగ్రెస్ అధిష్ఠానం మరో వృద్ధనేత అశోక్ గహ్లోత్‌ను ముఖ్యమంత్రిని చేసింది. రాహుల్‌గాంధీ అభిమతానికి విరుద్ధంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ముఖ్యమంత్రుల ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో కాంగ్రెస్ సీనియర్లు కీలక పాత్ర పోషించారు. సీనియర్ల ఒత్తిడికి సోనియాగాంధీ తలొగ్గారు. ఈ పరిణామంతో తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నప్పటికీ పార్టీ సీనియర్లు తనను స్వేచ్ఛగా పనిచేయనీయరన్న అభిప్రాయానికి వచ్చిన రాహుల్ గాంధీ దూరంగా ఉండటం మొదలెట్టారు. ఈ క్రమంలో ఇంటిని కూడా చక్కబెట్టుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఇప్పుడు అధికారమే లక్ష్యంగా,రాహుల్ ను ప్రదాని చేయడమే కర్తవ్యంగా సోనియా విపక్షాలతో సఖ్యతకు దిగారు. ఇప్పుడు ఇండియా కూటమి నేతలంతా రేపు రాహుల్ ప్రధాని అభ్యర్థి అన్నదానికి కట్టుబడి ఉండాల్సిందే. అందువల్ల ఇండియా కూటమి ఎప్పుడు విచ్ఛిన్నం అవుతుందో చెప్పలేం.

# విపత్తు నిర్వహణ తక్షణ అవసరం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది.

## ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

**అంచనాలకు మించి బిల్లులు చెల్లించిన డి ఈ పై చర్యలు తీసుకోవాలి.**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**కరీంనగర్,** కరీంనగర్ నగరపాలక సంస్థ పూర్తిగా అవినీతికి అడ్డాగా మారిందని కాంట్రాక్టర్ లకు కొందరు అధికారులు కొమ్ముకాస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అవినీతి అధికారుల దోపిడి ఆగాలంటే విజిలెన్స్ విచారణ చేపట్టాలని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలోప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ నగరంలో అభివృద్ధి పనుల్లో నాసిరకం పనులు జరిగాయని వీటికి తోడు జంక్షన్ల పునర్నిర్మాణం పేరుతో, కొత్త జంక్షన్ల నిర్మాణం పనులలో అవినీతి జరిగిందని ఒకే కాంట్రాక్టర్ వివిధ పేర్లతో కోట్ల రూపాయలు కాజేసాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్ ఎస్ ఆర్ పరిగణలోకి తీసుకో లేదని తీసుకునేందుకు ఎవరికి అవకాశం ఇవ్వకుండా వివిధ పేర్లతో కొటేషన్లను తయారుచేసి కాంట్రాక్టర్లతో కొందరు ఇంజనీ రింగ్ అధికారులు కుమ్మక్కై ప్రజా ధనాన్ని అప్పనంగా మింగేస్తున్నారని ఆక్రోషం వ్యక్తం చేశారు.ఇంత పెద్ద అవినీతి జరుగు తుందని కొద్దిరోజుల క్రితం అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ ఫిర్యాదు చేసిన అధికారుల్లో చలనం లేదని మేయర్, కమిషనర్ ఏమాత్రం పట్టించు కోవడంలేదని ఇంత జరుగుతున్నా గాని ఉన్నత స్థాయి అధికారులు కూడా మందలిం చకపోవడం చూస్తుంటే అధికార పార్టీ పెద్దలహస్తం ఉన్నట్లు అనుమానాలు వస్తున్నాయని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో జరిగిన పనుల్లో నాణ్యత లేని మూలంగా టవర్ సర్కిల్, మార్కెట్ ఏరియాలో నీరు ఎక్కడికక్కడ ఆగిపోయి షాపుల్లోకి నీళ్ళు వస్తున్నాయని ఇంజనీరింగ్ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని ప్రధాన రహదారుల వెంట పూర్తిగా నాసిరకం పనులే జరిగాయని మున్సిపల్ లో జరిగిన అభివృద్ధి పనులపై వెంటనే విజిలెన్స్ అధికారులు దర్యాప్తు జరిపి అధికారుల ఆటగట్టించాలని, అంచనాలకు మించి బిల్లులు చెల్లించిన ఇంజనీరింగ్ డీఈ పై చర్యలు తీసుకోవాలనిపైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పౌరసరఫరాల అక్రమాలపై నజర్

### పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా

**హైదరాబాద్:** ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు ఐదు బృందాలతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలిస్తారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తేదారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

## అటవీభూముల్లో మొక్కల పెంపకం

**ఆదిలాబాద్:** ఈ ఏడాది జిల్లాలో హరితహారం కింద అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల ను పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశారు.అటవీ ప్రాంతాల్లోని పలుచగా ఉన్న చోట, ఇతర ప్రాంతాల్లో లక్ష మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారుల చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు ఇప్పుడిప్పుడే అడపాదడపా కురుస్తోండడంతో అధికారుల హరితహారానికి సిద్ధమయ్యారు. ఈ విడతలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కోటి మొక్కలను నాటాలని అధికారులు నిర్ణయించారు. అటవీశాఖ, డీఆర్‌డీవో ఆధ్వర్యంలోమొక్కలను నాటాలని లక్ష్యంగా ఎంచుకోగా పలు ప్రభుత్వ శాఖలకు సైతం లక్ష్యాలని నిర్దేశించారు. హరితహారంలో కోటి మొక్కలు నాటాలని నిర్ణయించగా ఇందుకు అవసరమైన మొక్కలను వివిధ శాఖల ఆధ్వర్యంలో నర్సరీల్లో సిద్ధం చేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీల్లో వివిధ రకాల మొక్కల పెంపకాన్ని చేపట్టడానికి డీఆర్‌డీవో, మున్సిపల్, ఐటీడీఏ ఆధ్వర్యంలో సైతం వివిధ రకాల మొక్కలను పెంచుతున్నారు. ఈ విడతలో మొక్కలు నాటాల్సిన ప్రాంతాలను ముందుగానే గుర్తించిన అధికారులు ఏయే ప్రాంతాల్లో ఎలాంటి మొక్కలు నాటాలనే వాటిని గుర్తించి వాటిని నర్సరీల్లో సిద్ధం చేశారు. ప్రజలు ఇండ్లలో పెంచుకునేందుకు అవసరమైన మొక్కలను సైతం నర్సరీల్లో పెంచారు. గ్రామాల్లోని వివిధ ప్రాంతాల్లో టేకు, సీతాఫల్, మలబార్, వేప, కల్పేతర మొక్కలు, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు నాటేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ఎన్‌డిఏలో మిత్రపక్షాలకు విలువేదీ?

**న్యూఢిల్లీ :** పేరుకు ఎన్‌డిఎ ప్రభుత్వం అయినా పూర్తి మెజార్టీతో బిజెపికి ఉండడంతో బిజెపి చెప్పిందే చేస్తోంది..దాని మాటే సాగుతోంది. దీంతో మిత్రపక్షాలుగా ఉన్న కొన్ని పార్టీలు కేవలం నామమాత్రంగా ప్రభుత్వంలో కొనసాగుతు న్నాయి. దీంతో మోడీ నిర్ణయాలను ప్రశ్నించలేక పోతున్నాయి. పార్లమెంటులో కూడా బిజెపిదే హవాగా సాగుతోంది. గతంలో ఎన్‌డిఎ పక్షాల సమావేశాలు..చర్చలు ఉండేవి. వాజ్‌పేయ్ హయాంలో అన్ని పక్షాలను కలుపుకుని పోయే అవకాశం ఉండేది. పార్టీలో కూడా చర్చలు ఉండేవి. కానీ ఇప్పుడా అవకాశం లేదు. దీనికి తాజాగా బిజెపి అధ్యక్షులు నియామకమే నిదర్శనం. తెలంగాణలో బండిని మార్చి, కిషన్ ర ఎడ్డికి పగ్గాలు అప్పగించడంలో ఎలాంటి పార్టీ ప్రయోజనాలు కనిపించడం లేదు. ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక పార్టీనేతలు అయోమయంలో పడ్డారు. పార్టీలోనూ, ప్రభుత్వంఓలనూ ఏకపక్ష నిర్ణయాలపై ఎవరిని అడగాలో ఎవరికీ తెలియదు. పూర్తి మెజార్టీతో నరేంద్రమోడీ అధికారం చేపట్టడమనేది ఎన్‌డిఎ పార్టీలకు సంకటంగా మారింది. సొంత పార్టీలోనూ ఆయనను ఎదరించేవారు కరువయ్యారు. దీంతో ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టిస్తు న్నారు. అయితే తనకు బలముందున్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు సమయం వచ్చినప్పుడు తమ నిర్ణయం తీసుకంటారని గుర్తించడం లేదు. అప్పుడు నష్టపోయేది మాత్రం బిజెపియే. దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. కానీ ఈ దేశంలో ఒక ఇమేజ్ ఉన్న పార్టీగా మరోమారు అధికారంలోకి వచ్చే అవకాశం బిజెపికి ఉండకపోవచ్చు. తెలంగాణలో దూకుడుగా పోతున్న పార్టీని ఎందుకు వెనక్కి లాగారా తెలియదు. పార్టీ పగ్గానలు బండి నుంచి ఎందుకు లాక్కున్నారన్నది బండికి కూడా తెలియదు. తనకెందుకు ఈబాధ్యతలు అప్పగిస్తున్నారో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా తెలియదు. ఇలా ఒంఎటద్దు పోకడలతో నడిస్తే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియం తృత్వ పోకడలు విడనాడకుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. తెలంగాణలో అధికార బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న క్రమంలో బండిని తప్పించడం వల్ల..ప్రజల్లో విశ్వాసం పోయింది. బిఆర్ఎస్‌తో కుమ్మకయ్యారన్న ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో అంతిమంగా మళ్లీ ప్రజలు కాంగ్రెస్‌ను వెతుక్కొంటారు. ఇప్పుడు వ్యతిరేకించే పార్టీలు మళ్లీ కాంగ్రెస్ పంచన చేరుతున్నాయని, వ్యక్తులు కూడా చేరుతారని గమనించాలి. పప్పు ముద్దంటూ రాహుల్ ను ఇంతకాలం విమర్శిస్తూ వచ్చిన నేతలకు కర్నాటక ఫలితాలు చెంపదెబ్బకొట్టి చూపాయి. ఈ ప్రమాదా లను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి పనిచేయడం లేదు. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్లనే ఇలా చేస్తున్నారని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి అసవరం లేదు. బీజేపీ మిత్రపక్షాలేవీ మనస్ఫూర్తిగా కలిసి నడవడం లేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై టీడీపీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా దానికి తగ్గట్లుగా పోరాటాలుకు దిగడం లేదు. అయినా మోడీని వ్యతిరేకించే పార్టీల్లో ఐక్యత వస్తోంది. ఇది కాంగ్రెస్‌కు వరం కానుంది. బీజేపీ వైఖరితో ఎన్డీయే పార్టీలది తలోదారి చూసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలకు అవకాశాలు దక్కడం లేదు. ఈ పరిస్థితులు చూస్తుంటే ఎన్నికలు సమీపించే నాటికి ఎన్డీఏ అన్నది ఉంటుంద...అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించే లక్ష్యంతో విపక్ష పార్టీలు జతకడుతున్నాయి. ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని, బీజేపీకి ఢిల్లీలోనూ, రాష్ట్రాల్లోనూ ఏ పార్టీ కూడా అండగా నిలిచే అవకాశాలు లేవని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే పూర్తి మెజార్టీతో ఉన్న కారణంగానే మోడీ ద్వయం తమ నిర్ణయాలపై వెనక్కి తగ్గడం లేదు. ఎన్‌డిఎ పక్షాలకు విలువ ఇవ్వడం లేదు. రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చలేదని తెలుగుదేశం,వైసిపి పైకి అసంతృప్తి వ్యక్తం చేసినా గగట్టిగా పోరాడే ధైర్యం చేయడం లేదు. విపక్షాలు ఏకతాటిపైకి వస్తే బీజేపీకి ఇప్పటికిప్పుడు వచ్చే ఇబ్బందులు ఉండకపోవచ్చు. కానీ వచ్చే ఎన్నికల్లో మాత్రం బిజెపికి తీరని నష్టం జరగవచ్చు. తెలంగాణ లో బిఆర్ఎస్ ఎన్‌డిఎలో లేకున్నా లోపాయకారిగా ఒప్పందంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే విభజన సమస్యలను ప్రస్తావిస్తూ పలుమార్లు కలసి విన్నవించినా కేంద్రం పట్టించుకోవడం లేదు. తాజా మార్పులతో తెలంగాణలో బిజెపికి పుట్టగతులు లేకుండా చేసుకునే ప్రయత్నం జరిగిందనే చెప్పాలి. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సున్నా చుట్టడం ఖాయం. ఏపీ విభజన జరిగినపుడు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటు వేదికపైనే వాగ్దానం చేశారు. దాన్ని అమలు చేయకపోవడం సరైనది కాదు. బీజేపీ సంకీర్ణధర్మాన్ని పాటించకుండా బెదరింపు ధోరణిలో ఉంటోంది. తెలంగాణతో పోలిస్తే ఏపిలో బిజెపికి ఈ మాత్రం కూడా బలం లేదు. మోడీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే దేశంలో బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు.

# జనాభా నియంత్రణ అందరి కర్తవ్యం !



**హైదరాబాద్:** జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగుదలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో దీనిని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించు కోవాల్సిన పరిణామం. ప్రభుత్వం అంకుశం పెట్టి చెప్పలేదు. చైనాలాగా నియంత్రించలేదు. అయినా చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానే క సమస్యలు ఎదుర్కొంటున్నాయి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో...కలగా మిగిలింది. నియంత్రణ లేకపోవడం తో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించ లేక సతమతమవుతు న్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్ఠికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలు గా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. కోవిడ్ ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థితులను తల్లక్రిందులు చేసింది. కోవిడ్ మహమ్మారి సృష్టించిన అల్లకల్లోల పరిస్థితులు సమసిపోతున్న తరుణంలో రష్యా- ఉక్రెయిన్ల మధ్య తలెత్తిన యుద్ధంతో ప్రపంచం ఒక భయానక ఆర్థిక సంక్షోభాన్ని చవిచూస్తున్నది. అగ్రరాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్య లు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరా లకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతు న్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగు తున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి.

# కాంగ్రెస్‌కు అంతర్గత శత్రువుల ముప్పు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు..



ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహిం చదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుం టారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్‌ఓ కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. కర్నాటక ఫలితాల తరవాత సడన్‌గా రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆశావహ దృక్పథం కనిపించింది. ఇంకేముంది అంతా తామే ముఖ్యమంత్రి అన్న ధీమాలో ఉన్నారు. గెలిచిపోయాం..అధికారం వచ్చేసిందన్న పగటికలలు కంటున్నారు. బిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనేం దుకు రకరకాల విన్యాసాలు జరుగుతున్న వేళ దానిని సమర్థిస్తూ పోవాల్సిన క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఉదాహరణకు సీతక్కను అవసరమైతే సిఎం చేస్తామన్న రేవంత్ ప్రకటనతో మిగతా వారంతా నొచ్చు కున్నారు. ఎందుకంటే మేం సిఎం అవుదామనుకుంటుంటే మధ్యలో సీతక్క ఏంటన్న ప్రశ్న అందరిలోనూ వచ్చింది. అందుకే రేవంత్ నిర్ణయంతో పనిలేదన్న సంకేతాలు ఇచ్చేశారు. గిరిజన మహిళ అయిన సీతక్కను ముందు పెట్టడం ద్వారా కాంగ్రెస్‌కు లబ్ది చేకూర్చాలన్న సంకల్పం రేవంత్‌లో ఉండివుంటుంది. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్ని స్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత అధ్యక్ష స్థానాన్ని సవాల్ చేస్తున్న వారంతా కూటమి కట్టి వలసవాదులు అంటూ కొత్తవాదన తెచ్చి పార్టీ పరువును పణంగా పెట్టి పోరాడుతున్నారు. పార్టీలో చేరిన వారిని పనిచేయకుండా చేయడం వారి నైజం. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చింది. ఇదే విషయాన్ని రాహుల్ కూడా నేతలకు స్పష్టం చేశారు. కలసి పనిచేయాలని హితవు పలికారు. పరస్పరం సవాళ్లు విసరుతున్న నేతలతో సంప్రదించారు. వారిని దారికి తెచ్చే ప్రయత్నం చేశారు కలసి సాగాలని హితవు చెప్పారు. అధికారంలోకి రావాలంటే కలసికట్టుగా ఉండాలని అన్నారు.. రాజకీయ పదవుల కోసం ప్రతిసవాళ్లు విసురుకుంటున్న ఈ నేతలు వలసవాదులు అంటూ రేవంత్ వర్గాన్ని ఎండగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మరో ఐదు నెల్లో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ తన జోరును పెంచి తెలంగాణలో అధికార బిఆర్‌ఎస్ కు సవాళ్లమీద సవాళ్లు విసురుతోంది. ముందే ఎన్నికల వేడిని ఎక్కించే ప్రయత్నాల్లో కాంగ్రెస్ నేతలు ఉండాల్సిఉండగా అందుకు భిన్నంగా వ్యవహరించడం ప్రజల్లో ఆగ్రహం తెప్పిస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అంతర్గత విభేదాలు బయట పడ్డాయి. వీటిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో బిఆర్‌ఎస్, బిజెపిలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయినా వారిలో చలనం లేదు. అన్ని వర్గాలను కలుపుకుని పోయే ప్రయత్నాల్లో ప్రస్తుత నేతలు ఉన్నా వారిని టార్గెట్ చేస్తున్న తీరు ప్రజలకు కూడా ఏవగింపు కలిగిస్తోంది. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కలుపుకుని కేంద్రంలో కలిసి పనిచేసేలా సార్వత్రిక ఎన్నికలకు జాతీయ నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్న తరుణంలో తెలంగాణ కాంగ్రెస్‌లో కీచులాటలు పార్టీకి తలనొప్పిగానే భావించాలి. పార్టీలో బలమైన పునాది కలిగిన నాయకులను, ప్రజల్లో పలుకుబడి ఉన్న వ్యక్తులను కలుపుకుని పోవాలని సూచిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్ కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. తెలంగాణలో పరిస్థితులు అనుకూలంగా మారుతున్న వేళ తమలో తాము కొట్లాడుకోవడం ద్వారా బలహీనతను బయట పెట్టుకోవడం తగదని నేతలు గుర్తించాలి.గతంకన్నా మరింత బలోపేతంగా సాగాలని నిర్ణయించడంలో విఫలం అవుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీయేతర ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాల కు గండి కొట్టుకుంటున్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర చేపట్టిన తరవాత గతం కన్నా భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కొంత పరిణతి చెందిన నేతగా కనిపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో కాంగ్రెస్ ఎదగాల్సింది పోయి పదవుల కోసం బజారున పడడం సరికాదు. కలహాలతో కాపురాన్ని కూల్చుకునేలా చేసుకుంటున్నారు.

# దిద్దుబాటు చర్యలపై కానరాని ఆసక్తి

**- డాలర్ దూకుడును అడ్డుకునే చర్యలేవీ - నిపుణులతో చర్చకు చొరవ చూపని ప్రధాని**



**న్యూఢిల్లీ:** ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి తీవ్ర ఒడిదుడుకుల్లోనే ట్రేడ్ అవుతున్నది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దేశీయ కరెన్సీ.. ఒకానొక దశలో మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 82.05 స్థాయిని తాకింది. దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన మద్దతు రూపాయిని ముంచేస్తున్నది. రూపాయి మారకం విలువ డాలర్‌తో చూస్తే 82 దాటింది. రానున్న రోజుల్లో మరింత పతనం కావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎగుమతుల కంటే దేశ దిగుమతులు ఎక్కువగా ఉండటం, దేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు క్షీణిస్తుండటమే ఇప్పుడు ప్రధానంగా రూపాయి విలువను వేగంగా దిగజార్చుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిని అడ్డుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అలాగే నిపుణుల సలహాలు తీసుకోవడం లేదు. దేశంలో చర్చ చేయడం లేదు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతుండటం కూడా రూపాయిని ఒత్తిడికి లోనుచేస్తున్నాయని అంటున్నారు. అయితే దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగుస్తుండటం రూపాయికి కొంత జోష్‌ను తెస్తున్నదని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని అభివర్ణిస్తున్నారు. మంగళవారం ఉదయం నష్టాల్లో కదలాడి చివరకు స్టాక్స్ సూచీలు కూడా లాభపడ్డాయి. తదనుగుణంగానే రూపాయీ పుంజుకున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం కూడా కలిసొచ్చిందంటున్నారు.ఎనిమిది సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ సాధించిన ఘనతలు లేదా విజయాలు అంటూ నిత్యం వండి వారుస్తున్న కథనాలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు. రూపాయిని పట్టుకుంటే తెలిసిపోతుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న ముడి చమురు ధర పదేండ్ల నాటి స్థాయికి పెరిగిందన్న వార్తలను కొట్టిపారేయలేం. మంచి రోజుల పేరుతో అధికారాన్ని పొంది బాదిన తీరును, చమురు మీద పెంచిన పన్నులను పక్కన పెడితే రూపాయి విలువ పతనాన్ని అరికట్టలేని అసమర్థత కారణంగా ఈ రోజు మనం ప్రతి పీపాకు పదేండ్ల నాటి కంటే అదనంగా రూ. 3,233.24 చెల్లిస్తున్నాము. పదేండ్ల క్రితం రూపాయి విలువ డాలరుకు 51.13 ఉండగా, మోడీ ఏలుబడిలో 2022 జూన్ పదిన అది 77.79కి దిగజారింది. అందువలన పదేండ్ల క్రితం, ఇప్పుడు ముడి చమురు ధర ఒకే విధంగా ఉన్నప్పటికీ మనం చెల్లించే మొత్తం భారీగా పెరిగింది. రూపాయి విలువను కాపాడలేదంటూ నరేంద్ర మోడీతో సహా బిజెపి నేతలందరూ మన్మోహన్ సింగ్ సర్కార్‌ను దులిపి వేశారు. మోడీ సర్కార్ నిర్వాకానికి ఇప్పుడు దేశ ప్రజలందరూ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.ఇప్పటికే ఎనిమిది సంవత్సరాల ద్రవ్యోల్బణ రికార్డును మోడీ సర్కార్ అధిగమించింది. పెట్రోలు, డీజిలుకు కూరగాయల సాగుకు నేరుగా సంబంధం లేకున్నా రవాణా,సాగు, ఇతర ఖర్చు పెరిగి వాటి ధరలు కూడా పెరుగుతాయి. చమురు దిగుమతులను తగ్గించి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తానని చెప్పిన నరేంద్ర మోడీ గత ఎనిమిదేండ్లలో ఉన్న ఉత్పత్తిని కూడా కొనసాగించలేని స్థితిలోకి చమురు సంస్థలను నెట్టారు. దేశంలో జనం ధరల పెరుగుదలతో అల్లాడిపోతుంటే రష్యా నుంచి చవకగా దిగుమతి చేసుకున్న ముడి చమురును శుద్ధి చేసి ఐరోపా దేశాల కోసం ఎగుమతి చేస్తున్నారంటే దీని వలన లబ్ధి పొందేది ఎవరన్నది ఆలోచించాలి. ఐరోపా దేశాల నుంచి వాటికి ప్రతిగా నరేంద్ర మోడీ పలుకుబడితో తక్కువ ధరలకు సరకులను దిగుమతి చేసుకుంటున్నామా అంటే అదీ లేదు. మొత్తంగా కార్యదక్షత లేని నాయకుడి నిర్ణయాల కారణంగా మనం నష్టపోతున్నాం.

# అప్పుల సాగుతో అన్నదాతలు కుదేలు

**నిజామాబాద్:** అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులన్ని గతేడాది వరదనీటిలో కొట్టుకుపోయాయి. సకాలంలో బ్యాంకు రుణాలు అందకపోయినా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి పంటలు సాగుచేశామని జిల్లా రైతులు వాపోతున్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరితో పాటు మొక్కజొన్న, పసుపు పంటలు వేస్తున్న రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. నష్టపోయిన పంటలకు, ఆస్థులకు పరిహారం అందించాలన్న డిమాండ్ సర్వత్రా నెలకొంటోంది. ఇదిలావుంటే ప్రకృతి వైపరీత్యాల కారణంగా జరిగిన నష్టాలకు కేంద్రప్రభుత్వమే పరిహారం అందించాల్సి ఉంటుందని అధికార బిఆర్‌ఎస్ నేతలు చెబుతున్నారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోగా, అతివృష్టి, అనావృష్టి కారణాల వల్ల పంటలను కోల్పోయే రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవడం లేదు. కంటితుడుపు చర్యలకే పంట నష్టం సర్వేలు జరుగుతున్నాయి. పంట నష్టం గురించి అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చినప్పుడు తమకు ఎంతో కొంత నష్టపరిహారం వస్తుందని ఆశ పడుతున్నారు. వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు, ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షం, వడగండ్లు, కరువుతో పంట నష్ట పోయిన పరిహారం అందక రైతులు అ ప్పుల ఊబిలో కూరకపోతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం బీమా నిబంధనలు సడలించి గతంలో ఫస ల్ బీమా యోజన పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం లో బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులతో పాటు పొందని రైతులకు అవకాశం కల్పించేవారు. పంట రుణాలు పొందిన రైతులకు బీమా తప్పని సరి. రుణాలు పొందిన వారు ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాల్సి ఉంటుంది. ఎకరం చొప్పున ప్రీమియం చెల్లించడం ద్వారా పైరు నాటు వేసినప్పటి నుంచి కొత కోసే వరకు పంట నష్టానికి బీమా కంపెనీలు బాధ్యత వహిస్తుంటాయి.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు భరోసా లేకుండా పోతోంది. పంటల సాగు సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు రైతన్న తీ వ్రంగా నష్టపోతుండగా, ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలవుతున్నారు. ప్రకృతి వైపరిత్యాలకు దెబ్బతిన్న పంటలకు రైతులను ఆదుకునేందుకు ఫసల్ బీమా పథకం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేం దుకు పలు పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ అన్న దాతలకు మాత్రం ఎలాంటి ప్రయోజనలు చేకూరడం లేదు. ఈ పథకాలకు ప్రభుత్వాలు మధ్యంతరంగా నిలిపివేయడంతో అమలుకావడం లేదు. పంట నష్టం సర్వేలతోనే అధికారులు సరిపెడుతున్నారు. ఇవి కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి. నష్టం పరిహారం సకాలంలో అందించకపోవడంతో రైతులకు అప్పులే మిగులుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గతంలో ఫసల్‌భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రకృతి వైఫరీత్యాల సమయంలో దెబ్బతిన్న



పంటలకు ఈ పథకం ద్వారా రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించేవారు. ఈపథకంలో లోపాలున్నాయనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ప్రత్యామాయ్నంగా మరో పథకం ఏవి తీసుకురాలేదు. ప్రకృతివైఫరీత్యాలతో మూడేళ్లుగా నష్టపోతున్న రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. రైతులు ఏ కారణంతో చనిపోయిన రైతుబీమా అమలుచేస్తున్న ప్రభుత్వం పంట నష్టపోతే ఆర్థిక భరోసా మాత్రం ఇవ్వడం లేదు.

# భారీగా టేకు మొక్కల పెంపకం

**అడవుల విస్తీర్ణం పెంపు కోసం కసరత్తు**

**వరంగల్:** వరంగల్ ఉమ్మడి జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టేలా జిల్లాల యంత్రాంగం సిద్ధం అయ్యింది. ఈసారి అయిదు జిల్లాల వ్యాప్తంగా అయిదు కోట్లకుపైగా మొక్కలు నాటడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకు అనుగుణంగా నర్సరీల్లో మొక్కలను పెంచుతున్నారు. వీటిల్లో దాదాపు 60 శాతం టేకు మొక్కలే ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి, అటవీ, వ్యవసాయ, ఉద్యాన, పోలీసు, విద్యా, తదితర శాఖలు భాగస్వామ్యం కానున్నాయి. వరంగల్ నగరంలో మొక్కలు నాటే బాధ్యతను వరంగల్ మహానగర పాలక సంస్థ తీసుకొంది. హరితహారం విజయవంతం కావాలంటే గ్రామ స్థాయి ప్రజల భాగస్వామ్యం ఉండాలని సర్కారు భావించింది. అందుకే గ్రామాల్లో గ్రామ హరిత రక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తోంది. అధికారులు ఊరూరా తిరిగి కమిటీలతో సమావేశమై మొక్కలు నాటాక సంరక్షణ బాధ్యతను వారికి అప్పగించేందుకు ప్రణాళిలకు సిద్ధం చేశారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టా త్మకంగా తీసుకున్న తెలంగాణకు హరితహారం కింద జనగామ జిల్లాలో ఆటవీ సంపదను 33 శాతాని పెంచాలన్న లక్ష్యాన్ని నిర్దేశించింది. హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం జనగామ జిల్లాలో పెద్దఎత్తున మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇప్పటికే కలెక్టర్ చొరవతో సీడ్ బాంబింగ్ పెద్ద ఎత్తున చేపట్టి విజయవంతం చేశారు. అడవులను 33 శాతానికి పెంచేందుకు మహోద్యమం లా మొక్కల పెంపకానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టింది. దీంతో కరువు జిల్లా జనగామలో ప్రయోగించిన సీడ్‌బాల్స్ మొలకెత్తి హరితహారం ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వ భూములు, కంటూరు కందకాలు, ఖాళీ ప్రదేశాల్లో వేసిన విత్తన బంతులు ఇటీవల వర్షాలకు మొలకెత్తి జిల్లా యంత్రాంగం ఆశలకు ఊపిరిలూదాయి. జిల్లాలో అటవీ సాంద్రత తక్కువగా ఉండంతో అటవీ సాంద్రతను పెంచాలని దృఢసంకల్పంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

# ధాన్యం ఎగుమతులపై నిషేధం ఎందుకో?

**హైదరాబాద్:** మన ధాన్యం కేంద్రం కొనుగోలు చేయడం లేదని తెలంగాణ



ఎప్పటినుంచో గగ్గోలు పెడుతోంది. ధాన్యం కొనుగోళ్లపై నియంత్రణ ఎత్తేయాలని కోరుతోంది. అయినా కేంద్రం పట్టించుకోవడం లేదు. తాజాగా బియయం ఎగుముతలపై ఆంక్షలు విధించడంతో అక్కడ బియ్యం నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి.మరోవైపు ధాన్యం ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయి. కానీ రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. కొనుగోలు దారులకు ధాన్యం సరసమైన ధరలకు దక్కడం లేదు. లోపం ఎక్కడ ఉందో అర్థం కావడం లేదు. ఈ క్రమంలో ధాన్యం ధరలను కంట్రోల్ చేసేందుకు ఎగుమతులపై ఆంక్షలు విధించారు. ఇదంతా ఓ మాయలాగా కనిపిస్తోంది. ధాన్యం పండుతున్న రాష్ట్రాలు నేరుగా ఎగుమతులు చేసుకునేలా ప్రోత్సహించాలి. అలాగే గోదాముల్లో మగ్గుతూ..ముక్కిపోతున్న ధాన్యాన్ని వెలికి తీయాలి. కొత్త ధాన్యాన్ని నింపాలి. మోడీ తొలినాళ్లలో గోదాముల్లో బియ్యం ముక్కిపోతున్నాయని ఆరోపించారు. వాటిని పేదలకు అందించాలన్నారు.కనీసం ఈ ఒక్క హామీ అయినా మోడీ నెరవేర్చలేదు. రైతులు పండిస్తున్న ధాన్యంపై ఆంక్షలు విధించకుండా ఎగుమతులకు ప్రాధాన్యం ఇవ్వాలి.వ్యవసాయంపై జీతాయ విధానంతో ముందు కు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. ప్రపంచం మొత్తానికి ఎగుమతి చేయగల సత్తా మనరైతులకు ఉంది. అలాంటి భూములు, నీటి వనరులు ఉన్నాయి. అయినా ఎందుకనో జాతీయ వ్యవసాయ విధానం అమలు కావడం లేదు. తాజా బియ్యం ఎగుమతులపై ఆంక్షలు విధించడంతో అమెరికాలో బియ్యం కొరత ఏర్పడింది. మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగమించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. లేదా ఎగుమతుల విధానంలో అయినా మార్పులు చేసుకోవాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వారిని వ్యవసాయంలో స్థిరపడేలా చేయాలి. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఉపాధి దొరక్క ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకు నేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తి దారులు, కమీషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపో యాయి. పాలకపక్షం అయినా,ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశు ద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. రైతులను రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చడం లేదు. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలకు స్వస్తి పలికి నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ది చేయాలి.బియ్యం ఎగుమతులను కొనసాగిస్తూనే...ధాన్యం ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలి. ఎగు మతుల నిషేధం వల్ల దేశీయంగా ధరలు తగ్గుతాయని అనుకోవడం సరికా దు. రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# శ్రీరాంసాగర్‌లో ఏటేటా ఇసుక మేటలు

## - తగ్గుతున్న నీటి నిల్వ సామర్థ్యం - చర్యలు తీసుకోవాలంటున్న నిపుణులు



**నిజామాబాద్,ఆగస్ట్9:** శ్రీరాంసాగర్‌లో ఏటేటా వరదల కారణంగా ఇసుక మేటలు పెరుగు తున్నాయని, ,పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ పూడిక సమస్యలపై నిపుణులు నివేదించినా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా సమస్యకు పరిష్కారం దక్కడం లేదు. చెరువుల్లో పూడిక తీసామని చెప్పకుంటున్న అధికార బిఆర్‌ఎస్ ఇలాంటి సీరియస్ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడి సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటికీ చర్యలను చేపట్టక పోవడం గమనార్హం. రైతులకు 1983లో ప్రాజెక్టు అందు బాటులోకి వచ్చిన సమయంలో 112 టీఎంసీలు ఉన్న నీటి నిల్వ సామర్థ్యం.. 2010 వచ్చే వరకు 90 టీఎంసీలకు పడి పోయింది. వరదనీటి ద్వారా మట్టి, ఇసుక వచ్చి చేరడం వల్ల ఎస్సారెస్పీ సామర్థ్యం మరింత తగ్గిందని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేశారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రం హయాంలో 2014లో రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ అధికారులు ఎస్సారెస్పీలో 15 రోజుల పాటు సర్వే చేశారు. పోచంపాడు నుంచి బాబ్లీ వరకు పడవలలో ప్రాజెక్టు అంతా తిరుగుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో సర్వే నిర్వహించారు. ప్రాజెక్టులోని అన్ని ప్రాంతాలు తిరిగి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన సర్వే ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టులో 80.10 టీఎంసీల నీళ్లే నిలువ ఉంటున్నాయని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నివేదిక ప్రకారం గెజిట్ విడుదల చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదికలో కోరారు. కాగా, అప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో ఈ నివేదికను పట్టించుకోలేదు. ఇప్పటికీ అమలు చేయలేదు. వారి సర్వే ప్రకారం ప్రతీ సంవత్సరం భారీగా మట్టి, ఇసుక వచ్చి చేరుతోంది. దీని వల్ల ప్రతి యేటా ఒక టీఎంసీ వరకు సామర్థ్యం తగ్గుతోందని వారు అంచనా వేశారు. ఇలాగే ఇసుక, మట్టి కొన్నేళ్ల పాటు వస్తే నీటి నిల్వ సామర్థ్యం భారీగా తగ్గుతుందని వారు స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ మట్టి, ఇసుక రాకను మొదటనే అరికట్టాలని వారి నివేదిక ద్వారా కోరారు. ప్రాజెక్టు ఎగువన గోదావరిలో వనాలు పెంచాలని, చిన్న, చిన్న చెక్‌డ్యాంలను నిర్మించాలని వారు సూచించారు. గోదావరి నదిలో చెట్లను పెంచుతే ఇసుక, మట్టి ప్రాజెక్టు వరకు రాకుండా ఆగుతుందని వారి నివేదికలో సూచించారు. ఇప్పటి వరకు మాత్రం ప్రభుత్వం ఆ నివేదికను పట్టించు కోలేదు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్య వివరాలను మార్చలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును గోదావరి పై 112 టీఎంసీల సామర్థ్యంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టును 1983లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఏడు సార్లు మినహా, మిగతా అన్ని సార్లు గేట్లను ఎత్తి వరద నీటినిను గోదావరి నదిలోకి వదిలారు. ప్రతియేడు ప్రాజెక్టుకు భారీగానే వరద వస్తుంది. గోదావరి, మంజీరా, హరిదా నదులతో పాటు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి కాకతీయ, లక్ష్మి, సరస్వతీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడి గుత్ప, అలీసాగర్‌తో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించిన సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం సాగునీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ 90 టీఎంసీల నీళు ఉన్నట్లే నివేదికలు ఇస్తున్నారు. వరద ద్వారా వచ్చే మట్టి, ఇసుక నియంత్రణకు చర్యలు తీసు కోలేదు. ప్రాజెక్టు అధికారులు మాత్రం ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ సర్వే చేసింది వాస్తవమేనని తెలిపారు. దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని వారు తెలిపారు. ప్రభుత్వం ఎస్సారెస్పీపై దృష్టి సారించి చర్యలు చేపడితే నీటి నిల్వ సామర్థ్యం పెరగగలదు.

# లోపించిన ఆర్థిక క్రమశిక్షణ !

**న్యూఢిల్లీ:** అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పుల చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్‌పై ఇలాంటి వ్యాఖ్యలే ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం..వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతి లో పాలన సాగాలి. రైతుబంధు కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం..ప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. గతంలో శ్రీలక ఎదుర్కొన్న ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ఒక్క కుటుంబం చేతిలోనే అధికారం కేంద్రీకృతం కావడం...అందులో మిగతా మంత్రులకు భాస్వామ్యం లేకుండా పాలన సాగడం వంటి కారణాల వల్ల శ్రీలంక దివాళా తీసింది. దేశ సంపదను కొల్లగొట్టి, ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసి ఆర్థిక మాంద్యానికి కారణ మయిన శ్రీలంక పరిస్థితి నేతలకు కనువిప్పు కావాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అపపులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ కుటుంబం గుప్పిట్లో అధికారాన్ని ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. లేకుంటే నిజంగానే శ్రీలంక కన్నా దారుణ పరిస్థితులు ఏర్పడగలవు. ప్రజలు కూడా దోచిపెట్టినంత కాలం తింటారు. ఉపద్రవం ముంచుకొస్తే తిరగబడ తారనడానికి శ్రీలంక చక్కని ఉదాహరణ. ఏడాది క్రితం శ్రీలంక నేర్పిన పాఠం నుంచి మనమంతా గుణపాఠం నేర్వాలి. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను పందేరం చేస్తున్న కెసిఆర్,జగన్‌లు కళ్లు తెరవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు పేరుతో డబ్బున్న వారికి పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని తక్షణం ఆపాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాలను తక్షణం సమీక్షించాలి. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. జగన్న పథకాలపైనా సమీక్షించాలి. అవి ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. జగనన్న పేరుతో చేస్తున్న దుబారాలను అరికట్టాలి. నగదు బదిలీలతో బొక్కసం ఖాళీచేయడం ఆపాలి. రూపాయికి కిలో బియ్యం, ఉచిత విద్యుత్, రైతుబంధు, జగనన్న పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోయే బదులు ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగి నప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు.బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి తీరని దెబ్బ తగలగదని గుర్తించాలి. ఉచిత పథకాలు దురదను గోకినంత హాయిగా ఉంటుంది.

## చట్టాలు ఎవరికి చుట్టమో

# ప్రజలకు తెలుసు !

**అమరావతి:** దేశంలో అనేక ఏళ్లతరబడి కేసులు తేలడం లేదు. ఎందుకు తేలడం లేదో పాలకులు గానీ, న్యాయస్థానాలు కాని చెప్పడం లేదు. కేసుల విషయంలో ఏళ్లతరబడి వేచి చూసే కేసులు కోకొల్లలు. సామాన్యులకు సంబంధించిన కేసులు ఏళ్లతరబడి మూలుగుతున్నాయి. ఇకపోతే ఇచ్చిన తీర్పులు కూడా అమలు చేయడంలో పాలకులు కుట్రపూరతిత విధానాలు అమలు చేస్తున్నారు. తమకు ఇష్టం లేని తీర్పులను అమలు చేయడం లేదు. దీనిపై కోర్టులు కూడా నిలదీయలేక పోతున్నాయి. మరోవైపు అధికారంలో ఉన్నవారు.. లేదా లేక తమ ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న పార్టీల నాయకులపై తమ చేతుల్లో ఉన్న నిఘా సంస్థల ద్వారా కేసులు పెట్టడం కూడా గతంలో చూశాం...ఇప్పుడూ చూస్తున్నాం..ఇకముందు కూడా చూస్తాం.. అయితే కేంద్రంలోని బిజెపి సర్కారు పాలనలో ఇది మరింత తీవ్రంగా వుందన్న విమర్శలు ఉన్నాయి. నిఘా సంస్థలను, దర్యాప్తు సంస్థలను బిజెపి దుర్వినియోగం చేస్తోందని విమర్శలు వెల్లువెత్తు న్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రాల్లో ఉన్న పాలకులు కూడా తమ చెప్పు చేతల్లో ఉన్న దర్యాప్తు సంస్థలను కూడా దుర్వినియోగం చేయడం చూస్తూనే ఉన్నాం. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి లొంగిపోతే ఫర్వాలేదు. కాని ఏమాత్రం వ్యతిరేకంగా వున్నా వారిపై ఇ.డి, సిబిఐ, ఐ.టి...ఇలా ఎన్నో దాడులు తప్పడం లేదని స్వయానా ఆయా రాష్ట్రాల పార్టీలు, ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నాయి. నయా ఉదారవాద విధానాలు వచ్చాక రాజకీయ నాయకులు, పెట్టుబడిదారుల మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థులను వేటాడడానికి, లొంగదీసుకోవడానికీ పాలకులు దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా వాడుకుంటు న్నారు. ఏది ఏమైనా ఏ కేసులూ దాదాపు నిలబడడం లేదు. లాలూ యాదవ్ కేసునే తీసుకుంటే ఏళ్ల తరబడి దర్యాప్తులు సాగుతున్నాయి. అసలు కేసులే ఏళ్ల తరబడి నడుస్తుంటాయి. తీర్పులు వచ్చే నాటికి పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. అదే సమయంలో వాటిపై ప్రజల ఆసక్తి కూడా తగ్గిపోతుంది. పాలక పార్టీల కోరిక, ప్రయత్నం కూడా అదేకావడం మనం గమనించవచ్చు. ఈ క్రమంలో చట్టాల గురించి, న్యాయస్థా నాల గురించి మధ్యతరగతి, ఉన్నత వర్గాలలో పెద్ద చర్చే జరుగుతుంటుంది. తప్పు చేసిన వాడు ఎన్నటికీ తప్పించుకోలేడని, చట్టం ముందు అందరూ సమానులేనని, కింది కోర్టులో కాకపోతే పైకోర్టులో తప్పక న్యాయం జరుగుతుందని అంతా భావించి సరిపుచ్చుకుంటున్నారు. న్యాయస్థానాలు స్వతంత్రంగా వ్యవహరిస్తుంటాయని, రాజకీయ ప్రలోభాలకు లోనుకావని... ఇలా అనేక వాదనలు ముందుకు వస్తున్నాయే తప్ప అసలు ఏం జరుగుతుందో తప్ప ఎవ్వరికీ అంతు చిక్కడం లేదు. దేశంలో ఇప్పటికీ ఓ వందమంది ప్రముఖులు–న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, పత్రికా విలేకరులు, సాంఘిక మాధ్యమంలో ప్రముఖులు, కార్మిక నాయకులు, విద్యార్థి నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు వంటి వారు–ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. 90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబా, ప్రముఖ న్యాయవాది సుధా భరద్వాజ్, కవి రచయిత వరవర రావు, విద్యావేత్త స్వయానా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనవడు ఆనంద్ తెల్తుంబ్డే, రోనా విల్సన్, గౌతమ్ నవలఖ, సాగర్ గోర్కే, మీరన్ హైదర్ వంటి వారి మీద పెట్టిన కేసులు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రభుత్వాలను కూలదోసేవారుగా, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకో బడ్డ ప్రభుత్వాలను తుపాకీతో స్వాధీనం చేసుకుంటారని వారిపై ప్రధాన అభియోగం మోపారు. రాజద్రోహం కేసులను ఆపాదించారు. రాజకీయ నాయకుల మీద పెట్టిన అభియోగాలు వేలకోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని కేసులు పెడుతున్నారు. కానీ అణగారిన, దళిత, గిరిజన, మైనారిటీ, మహిళల గురించి మాట్లాడే వాళ్లు, రాసేవాళ్లు కనిపించరు. ఇదంతా ఒక ఎత్తయితే అన్యాయంగా కేసుల్లో ఇరికించి జైళ్లకు తోసేసిన వారు వేలాదిమంది ఉన్నారు. వారికి విచారణ, బెయిల్ లాంటివి దక్కడం లేదు. వారిగురించి ప్రస్తావించే పాలకులు కానరారు. వారికి జరుగుతన్న అన్యాయాన్ని ప్రశ్నించేదెవర్నదే ప్రశ్న. ఇదంతా ఎందుకంటే తాజాగా చంద్రబాబుపై కేసు గురించి చర్చించడానికి ముందు ఈ అంశాలను చర్చించడానికే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో వున్నారు. గత కొద్ది నెలల క్రితం తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ, అంతకుముందు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కూడా జైలుకు వెళ్లారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కుమార్తె, ఎమ్మెల్సీ కవిత విషయంలోనూ అరెస్టుపై హైడ్రామా నడుస్తోంది. నిజానికి ఇటువంటి రాజకీయ కక్షలు, కేసులు పెట్టుకోవడం, కోర్టుల చుట్టూ తిప్పడం, మన దేశానికి, రాష్ట్రానికి కొత్తేమీ కాదు. అధికారంలో ఉన్న పార్టీలు ప్రతిపక్షాలలో ఉన్న ప్రముఖ నాయకుల మీద కేసులు పెట్టడం, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వారు రాష్ట్రాల్లో ఉన్న నేతలపైనా కేసులు మామూలయి పోయాయి. ఇలా తలా తోకలేని కేసులు పెట్టడం, ఏళ్ల తరబడి బెయిల్ ఇవ్వకుండా, అసలు విచారణెలి లేకుండా జైల్లో దుర్భరమైన పరిస్థితులకు వారి జీవితాలకు బలి చేయడం సాధారణ వ్యవహారంగా మారింది. ఇదంతా చూస్తుంటే ఆర్థిక నేరగాళ్లకు, అందులో వారు పాలక వర్గాలకు చెందినవారైతే ..పరిస్థితి వేరుగా ఉంటోంది. ఈ చట్టం ఎవరికీ చుట్టం కాదనేది ఒక నానుడి మాత్రమే. పాలక పార్టీలు తిట్టుకోవడానికి ఉపయోగ పడే నినాదం మాత్రమే. చట్టం లేక రాజ్యం పాలకవర్గానికి కచ్చితంగా చుట్టమేనని దేశంలో జరుగుతున్న పై వివరాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. చట్టాలను నిక్కచ్చిగా అమలు చేయగలగాలి. చట్టం ఎవరికీ చుట్టం కాదన్న నినాదం నిజం కావాలి. అప్పుడే భారతీయ చట్టాలపై నమ్మకం కలుగుతుంది.

# తాలిబాన్లతో చైనా చెలిమి



**ఆఫ్ఘనిస్తాన్ :** తాలిబాన్ల పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ప్రపంచ దేశాలు ముందుకు రావట్లేదు. ఈ పరిస్థితిలో కమ్యూనిస్టు చైనా.. ఆఫ్ఘనిస్థాన్‌లో తన రాయబారిని నియమించి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ నెల 13న కాబూల్‌లో అడుగుపెట్టిన చైనా కొత్త రాయబారి జావో షెంగ్‌కి ఘన స్వాగతం లభించింది. ఆఫ్గనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ జావో ఈ నియామకాన్ని 'గొప్ప సందేశంతో కూడిన గొప్ప ముందడుగు'గా అభివర్ణించారు. తాలిబాన్ నేతృత్వంలోని ప్రభుత్వంతో సంబంధాలు ఏర్పరచుకుని ముందుకు సాగడానికి ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతంగా ఈ కొత్త రాయబారి రాకను ఆఫ్ఘన్ అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా, తాలిబాన్ స్వాధీనం చేసుకున్న తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌కు అధికారికంగా కొత్త రాయబారిని నియమించిన మొదటి దేశంగా చైనా అవతరించింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుండి తాలిబాన్ ప్రభుత్వం అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రయత్నిస్తోంది. ఈ నేపధ్యంలో చైనాతో దోస్తీ దానికి కలిసివస్తుందనటంలో సందేహం లేదు. అయితే, ఈ రెండు దేశాల మధ్య మైత్రి సంబంధాలు భారత్‌పై ఎటువంటి ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగామారింది. అయితే చైనా.. ఆఫ్ఘనిస్థాన్‌తో చెలిమి చేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అనాగరిక పాలన సాగిస్తున్న తాలిబాన్ ప్రభుత్వంతో చైనా స్నేహాన్ని ఏ దేశమూ కోరుకోవట్లేదు. కానీ, ఆఫ్గనిస్తాన్‌తో దోస్తీ వెనక చైనా లెక్కలు వేరే ఉన్నాయి. ఇప్పటికే అనేక రంగాలలో అమెరికాకు పోటీగా నిలిచిన చైనా ..సమీప కాలంలో ప్రపంచంలోనే పూర్తిస్థాయి అగ్రరాజ్యంగా నిలవాలని ఆశపడుతోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో అడుగు పెట్టడం కూడా అందులో భాగమే. ఇది చైనా వ్యూహంలో ఒక భాగమని విశ్లేషకులు సైతం అంటున్నారు. అమెరికా తన ఆధిపత్యాన్ని చాటుకున్న ఆఫ్ఘనిస్థాన్‌లో చైనా కూడా అదే పనిచేసేందుకు సిద్ధం అవుతోంది. అలాగే చైనా తన వాణిజ్య లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు ఆఫ్ఘనిస్థాన్‌ను వాడుకోవాలనుకుంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో వైట్ గోల్డ్‌గా పిలిచే లిథియం నిల్వలపై చైనా దృష్టి సారించింది. చైనా.. ఆఫ్ఘనిస్తాన్‌లో ముడి చమురు కోసం వెతకడమే కాకుండా, ఆఫ్ఘనిస్తాన్ ఖనిజ సంపదపై కూడా కన్నేసింది. చైనాను సాదరంగా ఆహ్వానించటం మినహా తాలిబాన్ల ముందు వేరే మార్గం లేదు. చైనాతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల లక్షలాది ఉద్యోగాలు ఏర్పడతాయని ఆఫ్ఘనిస్తాన్ ఆశపడుతోంది. చైనాతో స్నేహం వల్ల అంతర్జాతీయ సమాజంలో తమ పరిస్థితి కూడా మారుతుందని తాలిబాన్ భావిస్తోంది. కాగా చైనా– తాలిబాన్ స్నేహం భారతదేశానికి పలు సమస్యలను తెచ్చిపెట్టనున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్ పొరుగు దేశం ఇరాన్‌లోని చబహార్ పోర్టు ద్వారా మధ్య ఆసియా దేశాలతో కనెక్టివిటీని నెలకొల్పేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. అయితే ఆఫ్ఘనిస్తాన్‌లో చైనా ఉనికి కారణంగా అంతర్జాతీయ ఉత్తర–దక్షిణ కారిడార్ వంటి భారతదేశ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రభావితం కావచ్చు. తాలిబాన్ అధికారంలోకి రాకముందే ఆఫ్ఘనిస్థాన్‌లో కోట్లాది డాలర్ల విలువైన ప్రాజెక్టులను భారతదేశం ప్రారంభించింది. ఆ ప్రాజెక్టులను భారత్ పూర్తి చేయాలని తాలిబాన్ ప్రభుత్వం కోరుకుంటోంది. అయితే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌లో చైనా ఉనికి భారతదేశ అసంపూర్ణ ప్రాజెక్టులను ప్రభావితం చేసే అవకాశమైతే ఉంది.

# మత్స్యకారులకు భారంగా మారిన చేపల వేట



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో వేలాది కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నాయి. చేపల వేటనే నమ్ముకుని వారు బతుకుతున్నారు. అయితే, మారిన పరిస్థితులలో వారికి బతుకు భారమవుతోంది. సముద్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తగ్గుతున్న ధరలు, పెరుగుతున్న దళారుల ప్రమేయం, వేట ఖర్చులు వారి భవిష్యత్‌ని ఆందోళనలోకి నెట్టి వేస్తున్నాయి. వేట సాగకపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పటం లేదు. ప్రభుత్వం ఇస్తున్న డీజిల్ ధరలో రాయితీని పెంచడంతోపాటు, సబ్సిడీపై ఇస్తున్న డీజిల్‌ను పెంచాలని మత్స్యకారులు కోరుతున్నారు. కోస్తా తీర ప్రాంతం వ్యాప్తంగా మూడున్నర లక్షల కుటుంబాలు నివసిస్తుండగా, చేపల వేట ద్వారా సుమారు 66 వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. 600 వరకూ మెకనైజ్డ్, మూడు వేలకుపైగా మోటరైజ్డ్ బోట్లపై మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారు. సముద్రంలో ఎటువంటి ఆటంకాలూ లేనప్పుడు వేటకు వెళ్లి వీరంతా కుటుంబాలను పోషించుకుంటున్నారు.

ఏవైనా ప్రతికూల పరిస్థితులు ఉంటే పస్తులు తప్పవు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాయుగుండాలు, తుపానులు వచ్చినప్పుడు రోజుల తరబడి వేటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. కొన్ని సందర్భాల్లో నెలంతా ఖాళీగానే ఉంటున్నామని, అయినా తమను ఎవరూ ఆదుకోవట్లేదని మత్స్యకారులు వాపోతున్నారు. లీటర్ డీజిల్ ధర రూ.50 ఉన్నప్పుడు ప్రభుత్వం సబ్సిడీపై అందించేది. ప్రస్తుతం డీజిల్ లీటరు రూ.100కి పెరిగినా అప్పటి సబ్సిడీ రూ.9 మాత్రమే నేటికీ అందిస్తోంది. కనీసం రూ.30 అయినా ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మత్స్య సంపద అంతగా లభ్యం కానీ పరిస్థితుల్లో సముద్రంలో సుదూర ప్రాంతం వేటకు వెళ్లాల్సి వస్తోంది. నెలకు నాలుగుసార్లు వేటకు వెళితే మోటరైజ్డ్ బోట్లకు దాదాపు రెండు వేల లీటర్లు డీజిల్ వినియోగం అవుతోంది. ప్రభుత్వం 300 లీటర్లను మాత్రమే సబ్సిడీపై అందిస్తోంది. కనీసం మిగతా 2లో 1,500 లీటర్లయినా సబ్సిడీపై ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మెకనైజ్డ్ బోట్లకు ఇస్తోన్న మూడు వేల లీటర్ల డీజిల్ సబ్సిడీని ఐదు వేల లీటర్లకు పెంచాలని కోరుతున్నారు. గతం కంటే చేపల వేట తగ్గుతూ వస్తోందని మత్స్యకారులు చెబుతున్నారు.

రూరల్ తీర ప్రాంతాల్లో హెచరీలతోపాటు రొయ్యల చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్లు విపరీతంగా పెరిగాయి. వాటి వ్యర్థాలను సముద్రంలోకి నేరుగా వదిలేస్తున్నారు. దీంతో, మత్స్య సంపదకు తీవ్రంగా నష్టం జరుగుతోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. దీంతో, మత్స్యకారులకు వేట సరిగా సాగడం లేదు. ఇంధనం, ఐస్‌తో పాటు ఇతర ఖర్చులు రెట్టింపయ్యాయి. చాలా దూరం వేటకు వెళ్లాల్సి వస్తుండడంతో డీజిల్ వినియోగం బాగా పెరిగిపోయింది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రతికూల పరిస్థితుల్లో వేట చేయలేక అవస్థలు పడుతున్నామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిఆర్ఎస్‌ను దెబ్బతీసేలా

# చేరికలు


**హైదరాబాద్:** బిఆర్ఎస్ అసంతృప్తులకు కాంగ్రెస్ వేదిక కాబోతున్నది. ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇప్పటికే తమ్మల చేరగా తాజాగా మైనంపల్లి కూడా పార్టీని వీడారు. ఆయినా బిఆర్ఎస్ చలించడం లేదు. మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్‌లో చేరికతో హైదరాబాద్‌లో కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, మెదక్ నియోజకవర్గాలతో ఇంకా ఒకట్రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కనీసం నాలుగు నియోజకవర్గాల్లో మైనంపల్లి ప్రభావితం చేస్తారని ఆయన ముఖ్య అనుచరులు కూడా చెప్పుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా ప్రభావం ఉంటుందని అంటున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన బిగ్ షాట్‌లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో వీరంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. వీరందర్నీ సాదరంగా కాంగ్రెస్ పెద్దలు పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే బీఆర్ఎస్‌లో టికెట్ రాని మరో ఇద్దరు సిట్టింగులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలియవచ్చింది. కాగా ఢిల్లీలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , సీనియర్ నేత షబ్బీర్ అలీ పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. మొత్తానికి చూస్తే.. తాజా చేరికలతో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరినట్లయ్యింది. మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడు రోహిత్‌కు మెదక్ టికెట్ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ తిరుగుబావుటా ఎగరేశారు. ఇక వేముల వీరేశం పరిస్థితి కూడా అంతే.



# ఆ క్షణంలో ఏదో సాధించాననే ఫీలింగ్

తాను నటించిన ఒక్క తెలుగు సినిమా కూడా విడుదల కాకముందే.. ఇక్కడి స్టార్ హీరోయిన్లకు ఏమాత్రం తగ్గని క్రేజ్‌ని సాధించారు మలయాళ భామ మాళవిక మోహనన్. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈ మలయాళ మందారం ఇటీవల తన ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. ఈ సందర్భంలో ప్రభాస్ గురించి అభిమానులు అడగ్గా.. 'ప్రభాస్‌తో పరిచయం కాకముందు పలు ఇంటర్వ్యూల్లో ఆయన్ను చూశా. ఆ మాట్లాడే తీరు చూసి.. తాను అంతర్ముఖుడేమో, ఎవరితో ఎక్కువగా మాట్లాడడేమో అనుకున్నా. కానీ ఆయనతో కలిసి పనిచేయడం మొదలుపెట్టిన తర్వాత నా అభిప్రాయం తప్పని అర్థమైంది. నిజానికి ఆయనంత సరదాగా ఎవరూ ఉండరు. ఆయన ఉంటే సెట్ అంతా కోలాహలమే. డల్ మూమెంట్ అనేది ఆయన దరిదాపుల్లో ఉండదు.' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. 'నేను సాధించాను.. అని మీకు అనిపించిన క్షణమేది? అని ఓ అభిమాని అడగ్గా.. 'క్యూ లైన్లో వేచి ఉండకుండా డైరెక్ట్‌గా దేవాలయాల్లోకి అడుగుపెట్టిన క్షణంలో ఏదో సాధించాననే ఫీలింగ్.' అని సమాధానమిచ్చింది మాళవిక. 'ది రాజాసాబ్' తర్వాత మీరు చేయబోయే తెలుగు సినిమా ఏది? అనడగ్గా.. 'మీరే చెప్పండి?.. మీరు నన్ను ఏ హీరోకు జంటగా చూడాలనుకుంటున్నారు!? ' అంటూ ఎదురు ప్రశ్నించి అందంగా నవ్వేసింది మాళవిక మోహనన్.

# అతని నమ్మకం నిజమైంది



' నా కెరీర్‌లో 'మళ్లీ రావా' తర్వాత అద్భుతమైన అనుభూతిని అందించిన కథ 'అనగనగా'. దర్శకుడు సన్నీ, రచయిత దీప్తి ఎంతో చక్కగా సినిమాను తీర్చిదిద్దారు. ఈ సినిమాను అడివి శేషుకు చూపించాను. తాను చాలా ఎమోషనల్ అయ్యాడు. సినిమాలో విషయం ఉందని మెచ్చుకున్నాడు. అతని నమ్మకాన్ని ప్రేక్షకులు కూడా బలపరిచారు. బేసిగ్గా సినిమాలన్నీ థియేటర్లలో విడుదలయ్యాక ఓటీటీకి వస్తాయి. కానీ ఈ సినిమాకు వస్తున్న స్పందన చూసి, కొన్ని థియేటర్లలో సినిమాను విడుదల చేస్తున్నాం. ఆడియన్స్ బిగ్ స్క్రీన్‌పై కూడా చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నా' అని హీరో సుమంత్ తెలిపారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫీల్‌గుడ్ ఎంటైర్టైనర్ 'అనగనగా'. కాజల్ చౌదరి కథానాయిక. సన్నీ సంజయ్ దర్శకుడు. రాకేశ్‌రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మాతలు. ఓటీటీలో విడదలైన ఈ సినిమా ప్రేక్షకుల ప్రశంసలందుకుంటన్నది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌లో సుమంత్ మాట్లాడారు. దర్శకుడు సన్నీ మాట్లాడతూ 'ఈ కథ మమ్మల్ని అమ్మలా జోలపాడింది. నాన్నలా ధైర్యాన్నిచ్చింది. గరువులా జ్ఞానాన్ని నేర్పింది. ఈ సినీ ప్రపంచానికి మా అందర్నీ పరిచయం చేసింది. ఇంతటి ప్రోత్సాహాన్నిచ్చిన ఈటీవీ విన్ వారికీ, మా హీరో సుమంత్‌గారికీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా. వ్యాస్ పాత్రలో సుమంత్‌ని తప్ప మరొకర్ని ఊహించలేను. అంతబాగా చేశారాయన.' అని చెప్పారు. ఇంకా అతిథులుగా వచ్చిసిన అడివి శేష, ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి చిత్రబృందానికి అభినందనలు అంఇంచారు. చిత్ర నిర్మాత రాకేష్‌రెడ్డి కూడా మాట్లాడారు.

# అట్లీ సినిమా టైటిల్ అదేనా?



'పుష్ప 2'తో ఇండియన్ బాక్సాఫీస్ ఉలిక్కిపడే మాస్ హిట్ అందుకున్న అల్లు అర్జున్.. దర్శకుడు అట్లీతో హై స్టాండర్డ్ టెక్నికల్ మూవీతో రాబోతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ వీడియోనే భారీ హైప్ క్రియేట్ చేసింది. ఈ వీడియో చూశాక.. ఇది సూపర్‌హీరో కాన్సెప్ట్‌తో రానున్న సినిమా అని ఇట్టే అర్థమైపోతుంది. మార్వెల్, అవెంజర్స్ లాంటి హాలీవుడ్ కల్ట్ క్లాసిక్స్ తరహా కథతో ఈ సినిమా రాబోతున్నదని టాక్. అంతేకాదు, ఈ సినిమాలో హీరోగా, విలన్‌గా రెండు పాత్రల్లోనూ అల్లు అర్జునే కనిపిస్తారట.పస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో ఓ స్థాయిలో వైరల్ అవుతున్నది. కథ రీత్యా ఇందులో అయిదుగురు కథానాయికలకు ప్లేస్ ఉందట. ఇప్పటికే దీపికా పదుకోన్, మృణాళ్ ఠాకూర్, భాగ్యశ్రీ బోర్సే ఖరారైనట్టు తెలుస్తున్నది. మిగతా రెండు పాత్రలూ ఎవర్ని వరిస్తాయో చూడాలి. ఇదిలావుంటే ఈ సినిమాకు రెండు టైటిల్స్ ప్రస్తుతం ప్రచారంలో ఉన్నాయి.అందులో ఒకటి 'ఐకాన్' కాగా, రెండోది 'సూపర్‌హీరో'. గతంలో బన్నీ కోసమే దర్శకుడు వేణు శ్రీరామ్ 'ఐకాన్' టైటిల్ అనుకున్నారు. కానీ ఆ ప్రాజెక్ట్ సెట్ కాలేదు. అయితే.. అట్లీ సినిమాకు 'ఐకాన్' ఖరారయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తున్నది. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానున్నదని సమాచారం.

పూల గౌను సోయగాలు..

# కేన్స్‌లో మెరిసిన అలియా

అగ్ర కథానాయిక అలియాభట్ కేన్స్ చిత్రోత్సవంలో సందడి చేసింది. ఎర్రతివాచీపై నాజూకు అందాలతో హొయలొలికించింది. ఈ భామ వరుసగా రెండోసారి కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో భాగమైంది. రెడ్ కార్పెట్ ఎంట్రీకి ముందే తన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ షేర్ చేసింది అలియా. సాధారణ ఎంబ్రాయిడరీతో కూడిన పూల గౌను ధరించి వీక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. అక్కడక్కడా సన్నటి వజ్రాలు పొదిగిన ఈ గౌనులో అలియా దేవకన్యలా ఉందని ఆమె అభిమానులు సోషల్‌మీడియాలో ప్రశంసిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలను షేర్ చేసిన అలియా 'హలో కేన్స్' అంటూ రాసుకొచ్చింది. ఈ ఏడాది కేన్స్‌లో భారతీయ సినీరంగం నుంచి ఐశ్వర్యరాయ్, జాన్వీకపూర్, అలియాభట్, అతిధి రావు హైదరీ వంటి బాలీవుడ్ తారలు తళుక్కున మెరిశారు. కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్ శనివారంతో ముగియనుంది. ప్రస్తుతం అలియాభట్ 'లవ్ అండ్ వార్' 'అల్ఫా' చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది.



Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656